ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -197 | పేజీలు - 8 వెల - 03/- | ఆదివారం 26 అక్టోబర్ 2025



పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888


# 'మొంథా' తుపాను వస్తోంది...

**అప్రమత్తంగా ఉండండి : సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్**



- ఈ నెల 28న కాకినాడ వద్ద తీరం దాటనున్న తుపాను
- గంటకు 110 కి.మీ వేగంతో పెనుగాలులు వీచే అవకాశం
- ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం
- తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచన



అమరావతి,**అక్టోబర్ 25ప్రజా రిపబ్లిక్ న్యూస్**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై 'మొంథా' తుపాను విరుచుకుపడనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. యూఏఈ పర్యటన నుంచి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, తుపాను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగాన్ని సన్నద్ధం చేశారు. ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. వాతావరణ శాఖ జారీ చేసిన రెడ్ అలెర్ట్‌ను ప్రస్తావిస్తూ, ఈ నెల 26, 27, 28, 29 తేదీల్లో తుపాను ప్రభావం రాష్ట్రంపై తీవ్రంగా ఉంటుందని సీఎం తెలిపారు.
**మిగతాది 2లో...**

# మద్యం మత్తు లో బైకర్ నిర్లక్ష్యం

## కర్నూలు బస్సు ప్రమాదంలో వీడిన మిస్టరీ

- బైక్ వెనుక కూర్చున్న ఎర్రిస్వామి అనే యువకుడ్ని ప్రశ్నించిన పోలీసులు
- బైక్‌ను బస్సు ఢీకొట్టలేదని తేలిన వైనం
- ముందుగా బైక్ స్కిడ్ అయి డివైడర్‌ను ఢీకొట్టిందని నిర్ధారణ
- కిందపడిన బైక్‌ను బస్సు ఈడ్చుకెళ్లడంతో మంటలు



కర్నూలు **అక్టోబర్ 25ప్రజా రిపబ్లిక్ న్యూస్**
కర్నూలు జిల్లాలోని చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం వెనుక ఉన్న మిస్టరీ వీడింది. తొలుత ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, బైక్‌ను నేరుగా ఢీకొట్టడం వల్లే మంటలు చెలరేగాయని భావించగా, పోలీసుల దర్యాప్తులో అది తప్పని తేలింది. బైక్‌పై వెనుక కూర్చుని ప్రయాణిస్తూ స్వల్ప గాయాలతో బయటపడిన ఎర్రిస్వామిని పోలీసులు ప్రశ్నించడంతో అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం..
**మిగతాది 2లో...**

# సమ్మె విరమించిన పీహెచ్‌సీ వైద్యులు

- ఏపీ మంత్రి సత్యకుమార్‌తో ఫలించిన చర్చలు ..
- మూడు వారాలుగా సమ్మె చేస్తున్న వైద్యులు
- సమస్యల పరిష్కారానికి మంత్రి సానుకూలంగా స్పందించారన్న వైద్యుల అసోసియేషన్
- మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన అసోసియేషన్ నేతలు



2లో.

# నకిలీ మద్యం కేసులో జోగి రమేశ్ కి బిగుసుకుంటున్న ఉచ్చు!

- సిట్ అధికారుల విచారణలో జోగి రమేశ్ పేరును వెల్లడించిన ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్ధనరావు
- వైసీపీ హాయంలోనూ జోగితో కలిసి నకిలీ మద్యం వ్యాపారం చేసినట్లు వెల్లడి
- ఆఫ్రికా వెళ్లే ముందు జోగి రమేశ్ ను కలిశానన్న అద్దేపల్లి జనార్ధనరావు



అమరావతి,**అక్టోబర్ 25ప్రజా రిపబ్లిక్ న్యూస్**
ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన నకిలీ మద్యం కేసులో వైకాపా నేత, మాజీ మంత్రి జోగి రమేశ్‌కు ఉచ్చు బిగుసుకుంటున్నట్టు కనిపిస్తోంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్ధనరావు (%ూా%1) పోలీసుల విచారణలో దీని వెనుక జోగి రమేశ్ ఉన్నట్లు చెప్పినట్లు తెలుస్తోంది. అద్దేపల్లి జనార్ధనరావు పోలీసు విచారణలో చెప్పిన విషయాలు ఇప్పుడు ఏపీ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. తనను ఈ కేసులో ఇరికించే ప్రయత్నం జరుగుతోందంటూ జోగి రమేశ్ ఇప్పటికే పలుమార్లు మీడియా సమావేశాలలో పేర్కొనడం, వైకాపా నేతలు కూడా ఇదే
**మిగతాది 2లో...**

# హైదరాబాద్‌లో ఆర్టీఏ మెరుపు దాడులు..

**ప్రైవేట్ బస్సులపై కొరడా.. పలు బస్సుల సీజ్**

- కర్నూలు బస్సు అగ్నిప్రమాదం నేపథ్యంలో ఆర్టీఏ అప్రమత్తం
- హైదరాబాద్ వ్యాప్తంగా ప్రైవేట్ ట్రావెల్స్‌పై ముమ్మర తనిఖీలు
- బండ్లగూడలో 12 బస్సులపై కేసులు, 8 వాహనాల సీజ్



**హైదరాబాద్,అక్టోబర్ 25ప్రజా రిపబ్లిక్ న్యూస్**
కర్నూలులో జరిగిన బస్సు అగ్ని ప్రమాదం ఘటన నేపథ్యంలో తెలంగాణ రవాణా శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. హైదరాబాద్ వ్యాప్తంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పలు వాహనాలపై కేసులు నమోదు చేయడంతో పాటు కొన్నింటిని సీజ్ చేశారు. ఈ ఆకస్మిక తనిఖీలతో ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు బెంబేలెత్తారు.
**మిగతాది 2లో...**

# ఆస్ట్రేలియా పర్యటన విజయవంతం...



- పూర్తి విశ్వాసంతో తిరిగి వస్తున్నామంత్రి నారా లోకేశ్
- మంత్రి నారా లోకేశ్ ఏడు రోజుల ఆస్ట్రేలియా పర్యటన ముగింపు
- నాలుగు నగరాల్లో విశ్వవిద్యాలయాలు, పరిశ్రమల ప్రతినిధులతో భేటీ
- 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని స్పష్టీకరణ
- క్రీడలను కూడా ఆర్థిక వనరుగా మార్చే అవకాశం ఉందన్న లోకేశ్
- ఏపీకి ప్రయోజనకరమైన భాగస్వామ్యాలు వస్తాయని ధీమా వ్యక్తం
- నైపుణ్యాభివృద్ధి, ఆర్ అండ్ డీ రంగాలపై ప్రత్యేక దృష్టి

అమరావతి,**అక్టోబర్ 25ప్రజా రిపబ్లిక్ న్యూస్**
ఏపీ ఐటీ, మానవ వనరులు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తన ఏడు రోజుల ఆస్ట్రేలియా పర్యటనను విజయవంతంగా ముగించారు. నాలుగు నగరాల్లో సాగిన ఈ పర్యటన రాష్ట్రానికి ఎంతో ఫలవంతంగా సాగిందని, త్వరలోనే కీలక భాగస్వామ్యాలు కుదరనున్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ పర్యటన ద్వారా ఎన్నో విషయాలు నేర్చుకున్నానని, చర్చలు ఫలించి ఏపీకి మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. ఆస్ట్రేలియా పర్యటన ముగిసిన సందర్భంగా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు. "విశ్వవిద్యాలయాలు, ప్రముఖ పరిశ్రమలు, ఇండియా–ఆస్ట్రేలియా కౌన్సిళ్లు, సీఫుడ్ వాణిజ్య సంస్థలు, క్రీడా సముదాయాల ప్రతినిధులతో సమావేశమయ్యాను.
**మిగతా2లో...**

# చొరబాటుదారులను ఉపేక్షించేది లేదు

## బీహార్ ప్రచారంలో అమిత్ షా స్పష్టీకరణ



పాట్నా,**అక్టోబర్ 25ప్రజా రిపబ్లిక్ న్యూస్**
బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఖగడియా జిల్లాలో అధికార, ప్రతిపక్ష నేతలు నేడు పోటాపోటీ ప్రచార సభలు నిర్వహించారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' ను వ్యతిరేకించిందంటూ 'ఇండియా' కూటమిపై
**మిగతాది 2లో...**

# ఆధార్ లింక్ చేయకపోతే జీతాలు బంద్!

- తెలంగాణ ఉద్యోగుల వేతనాలకు ఆధార్ లింక్ తప్పనిసరి
- నిబంధన పాటించని ఉద్యోగుల జీతాలు నిలిపివేస్తామని హెచ్చరిక
- అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకే ఈ నిర్ణయమన్న ఆర్థిక శాఖ




2లో.



# ప్రాణ,ఆస్తినష్టం జరక్కుండా చర్యలు

- దూసుకుని వస్తోన్న మొంథా' తుపాన్
- అధికారులను అప్రమత్తం చేసిన సిఎం
- అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- తీరప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలన్న పవన్ కళ్యాణ్

**అమరావతి,అక్టోబర్ 25ప్రజా రిపబ్లిక్ న్యూస్** 'మొంథా' తుపాను వస్తోందని.. అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు ఆదేశించారు. ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకూడదని స్పష్టం చేశారు.
మిగతాది 2లో...

## హైదరాబాద్‌లో ఆర్టీఏ మెరుపు దాడులు..

(మొదటి పేజీ తరువాయి)

రంగారెడ్డి జిల్లా బండ్లగూడ, వనస్థలిపురం ప్రాంతాల్లో ఆర్టీఏ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 60కి పైగా వాహనాలను తనిఖీ చేయగా, నిబంధనలు పాటించని 12 బస్సులపై కేసులు నమోదు చేశారు. సరైన పత్రాలు, భద్రతా ప్రమాణాలు లేని 8 బస్సులను అక్కడికక్కడే సీజ్ చేసి సమీప పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మరోవైపు సంగారెడ్డి జిల్లా ముత్తంగి ఓఆర్ఆర్ ఎగ్జిట్–3 వద్ద, రాజేంద్రనగర్ పరిధిలోని గగన్‌పహాడ్ వద్ద కూడా అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్ వస్తున్న బస్సులను ఆపి సోదాలు నిర్వహించారు. బస్సుల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు, మెడికల్ కిట్ల లభ్యతను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎల్బీనగర్‌లోని చింతలకుంట వద్ద కూడా పలు వాహనాలపై కేసులు నమోదు చేశారు.ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఈ తనిఖీలు రాబోయే రోజుల్లోనూ కొనసాగుతాయని వారు స్పష్టం చేశారు.

## చొరబాటుదారులను ఉపేక్షించేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రమంత్రి అమిత్ షా విరుచుకుపడ్డారు. ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తించి, వారి స్వదేశానికి తరలిస్తామన్నారు. బిహార్‌లో జంగల్‌రాజ్ తిరిగి వస్తుందా? లేదా రాష్ట్రం అభివృద్ధి మార్గంలో కొనసాగుతుందా? అనేది ఈ ఎన్నికలు నిర్ణయిస్తాయన్నారు.

చొరబాటుదారులను కాపాడేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్ని యాత్రలైనా నిర్వహించ నివ్వండి. ఏం చేసినా.. వారిని ఆయన రక్షించలేరు. ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తిస్తాం. ఓటరు జాబితా నుంచి పేరును తొలగిస్తాం. వారి స్వదేశానికి పంపిస్తాం అని అమిత్ షా స్పష్టం చేశారు. ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కేవలం తన కుటుంబ ప్రయోజనాలపైనే దృష్టి సారించారని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నీతీశ్‌కుమార్ మాత్రం రాష్ట్ర సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఆర్జేడీ పాలనలో హత్యలు, దోపిడీలు తదితర అనేక నేరాలు యథేచ్ఛగా జరిగాయని, కానీ.. ఎన్డీయే హయాంలో

నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని చెప్పారు. జంగల్‌రాజ్ తిరిగి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకోవడం లేదన్నారు. ఇదిలావుంటే కేవలం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకే ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, బిహార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తెలిపారు. ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే.. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు 20 రోజుల్లోపు చట్టం తీసుకొస్తామన్నారు. 20 నెలల్లో నియామకాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఖగడియాలోని గోగ్రీలో నిర్వహించిన ప్రచార సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. బిహార్‌ను నంబర్ వన్‌గా మార్చేందుకు.. పెట్టుబడులు తీసుకురావడం, విద్యను ప్రోత్సహించడం, వైద్య సౌకర్యాలను మెరుగుపర్చడం అవసరమని పేర్కొన్నారు.

## ఆస్ట్రేలియా పర్యటన విజయవంతం...

(మొదటి పేజీ తరువాయి)

ఈ పర్యటన ఎంతో లోతైన అవగాహనను ఇచ్చింది" అని వివరించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని, అందుకు అనుగుణంగా మానవ వనరులను బలోపేతం చేయడం, పరిశోధన–అభివృద్ధి (ఆర్ అండ్ డీ) రంగాన్ని ప్రోత్సహించడం, నైపుణ్యం గల యువతను తయారు చేయడం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో క్రీడారంగానికి ఉన్న ఆర్థిక ప్రాధాన్యతను కూడా గుర్తించినట్లు లోకేశ్ తెలిపారు. క్రీడలను కేవలం వినోదంగానే కాకుండా, బలమైన ఆర్థిక కార్యకలాపాలుగా మార్చడంలో అపారమైన అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఆస్ట్రేలియాలో జరిపిన చర్చలు త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌కు అర్థవంతమైన భాగస్వామ్యాలుగా మారతాయనే పూర్తి విశ్వాసంతో తిరిగి వస్తున్నానని లోకేశ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## నకిలీ మద్యం కేసులో జోగి రమేశ్ కి బిగుసుకుంటున్న ఉచ్చు!

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా పోలీసుల విచారణలోనూ జోగి రమేశ్ పేరును అద్దేపల్లి జనార్దనరావు ప్రస్తావించడంతో ఆయన చుట్టూ ఉచ్చు బిగుసుకుంటోందని అంటున్నారు. కోర్టు అనుమతితో ఏడు రోజుల కస్టడీలో భాగంగా జనార్దనరావు, జగన్మోహనరావులను నిన్న నెల్లూరు, విజయవాడ జైళ్ల నుంచి కస్టడీలోకి తీసుకుని తూర్పు ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించి సాయంత్రం వరకు విచారించారు. ఈ క్రమంలో జనార్దనరావు సిట్ అధికారుల విచారణలో మాజీ మంత్రి జోగి రమేశ్ ప్రలోభాలకు లొంగి నకిలీ మద్యం తయారీ ప్రారంభించానని, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తనకు రూ. 3 కోట్లు సాయం చేస్తానని చెప్పారని, ఆ డబ్బుతో ఆఫ్రికాలో డిస్టిలరీ స్థాపించవచ్చని ఆశపెట్టారని చెప్పుకొచ్చారు. ములకలచెరువులో జయచంద్రారెడ్డి సాయంతో నకిలీ మద్యం తయారీ మొదలు పెట్టాలని, తద్వారా సీఎం చంద్రబాబును బద్నాం చేయొచ్చని జోగి చెప్పినట్లు విచారణలో అద్దేపల్లి వివరించారు. అంతే కాకుండా వైకాపా హయాంలో జోగి రమేశ్‌తో కలిసి అక్రమ మద్యం వ్యాపారం చేశానని, ఎన్నికల సమయంలో నిఘా పెరగడంతో ఆ వ్యాపారం నిలిపివేసినట్లు అద్దేపల్లి వెల్లడించారు. ఆఫ్రికా వెళ్లే ముందు రోజు ఇబ్రహీంపట్నంలో జోగి రమేశ్ ఇంటికెళ్లి కలిశానని, చాలా సేపు మాట్లాడుకోవడం జరిగిందని, తాను ఆఫ్రికా వెళ్లిన తర్వాత ఆయన మనుషుల ద్వారా ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలోని నకిలీ మద్యం తయారీ కేంద్రాల సమాచారమిచ్చి పట్టిచ్చారని జనార్దనరావు తెలిపారు. ఈ సమాచారంతో దర్యాప్తు అధికారులు జోగి రమేశ్ పాత్రపై మరిన్ని ఆధారాలు సేకరించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ కేసులో ఆయనపై ఆరోపణలకు బలం చేకూరడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ మొదలైంది.

## సమ్మె విరమించిన పీహెచ్‌సీ వైద్యులు

### మంత్రి సత్యకుమార్‌తో ఫలించిన చర్చలు ..

### మూడు వారాలుగా సమ్మె చేస్తున్న వైద్యులు

అమరావతి,**అక్టోబర్ 25ప్రజా రిపబ్లిక్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు మూడు వారాలుగా కొనసాగుతున్న పీహెచ్‌సీ వైద్యుల సమ్మెకు ముగింపు లభించింది. ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో జరిగిన చర్చల అనంతరం సంఘం నాయకులు సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించారు.

తమ దీర్ఘకాలిక డిమాండ్ల పరిష్కారంపై మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చినందున సమ్మెను విరమించినట్లు అసోసియేషన్ నేతలు తెలిపారు. పీజీ మెడికల్ ఇన్‌సర్వీస్ కోటా కొనసాగింపు, సర్వీసు సంబంధిత సమస్యలు, పదోన్నతులు, భత్యాలు వంటి అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. చర్చల్లో మంత్రి 2025–26 విద్యా సంవత్సరంలో పీజీ ఇన్‌సర్వీస్ కోటా 20 శాతం, అలాగే 2026–27లో 15 శాతం కొనసాగించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే గతంలో నిలిచిపోయిన డీఎన్బీ కోర్సుల్లో ప్రవేశాల అంశాన్ని పునరుద్ధరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా, ట్రైబల్ అలవెన్స్, టైమ్ బౌండ్ ప్రమోషన్లు, నోషనల్ ఇంక్రిమెంట్లు, అర్బన్ సర్వీస్ ఎలిజిబిలిటీ కాలాన్ని ఐదేళ్లకు కుదింపు, కొవిడ్ సమయంలో వేతనాలు అందని వారికి న్యాయం, అలాగే డిప్లొమా చేసిన వైద్యులు అదే స్పెషాల్టీలో ఉన్నత కోర్సులు (ఈఓఎల్) చేయగల అవకాశాలు వంటి అంశాలపై సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. సర్వీసు వ్యవహారాలకు సంబంధించిన నిర్ణయాల్లో వైద్య సంఘాల ప్రతినిధులను కూడా భాగస్వాములుగా చేసుకుంటామని మంత్రి స్పష్టం చేసినట్లు సంఘ నాయకులు తెలిపారు.

సహచర వైద్యులతో చర్చించిన అనంతరం సమ్మెను విరమించాలనే నిర్ణయానికి వచ్చినట్లు పీహెచ్‌సీ వైద్యుల అసోసియేషన్ నేతలు వెల్లడించారు. తమ సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం చూపిన సానుకూల వైఖరికి మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి గత నెల 28 నుంచి ఆందోళనలు చేపట్టిన పీహెచ్‌సీ వైద్యులు, ఈ నెల 3 నుంచి నిరవధిక సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే.

# ఆధార్ లింక్ చేయకపోతే జీతాలు బంద్!

### తెలంగాణ ఉద్యోగుల వేతనాలకు ఆధార్ లింక్ తప్పనిసరి

**హైదరాబాద్,, అక్టోబర్ 25ప్రజా రిపబ్లిక్ న్యూస్**

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ఆర్థిక శాఖ కీలకమైన హెచ్చరిక జారీ చేసింది. ఉద్యోగులందరూ తమ ఆధార్ వివరాలను ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ పోర్టల్ (ఐఎఫ్ఎంఐఎస్)తో తప్పనిసరిగా అనుసంధానం చేసుకోవాలని స్పష్టం చేసింది. ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు ఈరోజు (అక్టోబర్ 25) అర్ధరాత్రి వరకు గడువు విధించింది. గడువులోగా ఆధార్ వివరాలు నమోదు చేయని ఉద్యోగులకు ఈ నెల జీతాల చెల్లింపు నిలిపివేస్తామని తేల్చి చెప్పింది. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఈ ఆదేశాలు జారీ అయ్యాయి.

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో కలిపి సుమారు 10.14 లక్షల మంది శాశ్వత, తాత్కాలిక ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరందరి పేరు, హోదా, ఆధార్, ఫోన్ నంబర్ వంటి వివరాలను ప్రతి నెలా 10వ తేదీలోగా ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలని గత నెలలోనే ఆర్థిక శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. అయితే, ఈ నెల 16వ తేదీ నాటికి సగం మంది ఉద్యోగులు కూడా తమ వివరాలను నమోదు చేయలేదు. దీంతో ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. వివరాలు సమర్పించని వారి జీతాల బిల్లులను ప్రాసెస్ చేయవద్దని స్పష్టం చేసింది.

ఈ నిర్ణయం వెనుక ప్రధానంగా ఉద్యోగుల వివరాల్లో పారదర్శకత లేకపోవడం, కొన్నిచోట్ల అక్రమాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులు రావడమే కారణంగా తెలుస్తోంది. కొన్ని కార్యాలయాల్లో ఉద్యోగం మానేసినా లేదా అనధికారికంగా దీర్ఘకాలిక సెలవుల్లో ఉన్నా వారి పేర్ల మీద జీతాలు డ్రా చేస్తున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఆధార్, పేరు, మొబైల్ నంబర్ వంటి వివరాలను అనుసంధానించడం ద్వారా అసలైన ఉద్యోగుల సంఖ్యను తేల్చవచ్చని, తద్వారా అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చని అధికారులు భావిస్తున్నారు. పలుమార్లు సూచించినా కార్యాలయాలు స్పందించకపోవడంతో ఆర్థిక శాఖ ఈసారి గడువు విధించి హెచ్చరికలు జారీ చేసింది.

# మద్యం మత్తు లో బైకర్ నిర్లక్ష్యం





(మొదటి పేజీ తరువాయి) శివశంకర్, అతని స్నేహితుడు ఎర్రిస్వామి ఇద్దరూ బైక్‌పై లక్ష్మీపురం నుంచి రాత్రి 2 గంటలకు బయలుదేరారు. ఎర్రిస్వామిని ఇంటి వద్ద దించేందుకు శివశంకర్ తుగ్గలి బయల్దేరాడు. మార్గమధ్యంలో కియా షోరూం వద్ద ఓ పెట్రోల్ బంకులో ఇంధనం నింపుకున్నారు. రోడ్డుపైకి వచ్చిన కొద్దిసేపటికే వారి బైక్ అదుపుతప్పి స్కిడ్ అయింది. వేగంగా కుడివైపున ఉన్న డివైడర్‌ను ఢీకొట్టడంతో ఇద్దరూ కిందపడిపోయారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్వల్ప గాయాలైన ఎర్రిస్వామి, రోడ్డుపై ఎగిరిపడిన తన స్నేహితుడిని, రోడ్డు మధ్యలో ఉన్న బైక్‌ను పక్కకి తీయాలని అనుకున్నాడు. శివశంకర్‌ను రోడ్డు పక్కకు లాగేందుకు ఎర్రిస్వామి ప్రయత్నిస్తున్న సమయంలోనే, ట్రావెల్స్ బస్సు వేగంగా వచ్చింది. రోడ్డు మధ్యలో పడి ఉన్న వారి బైక్‌ను చాలాదూరం ఈడ్చుకెళ్లింది. దాంతో ఒక్కసారిగా నిప్పురవ్వలు చెలరేగి మంటలు వ్యాపించాయి. ఈ క్రమంలోనే బస్సు పూర్తిగా దగ్ధమైంది. బస్సు మంటల్లో చిక్కుకోవడం చూసిన ఎర్రిస్వామి భయపడి తన స్వగ్రామం తుగ్గలి వెళ్లిపోయాడు. కాగా, ఈ ఘోర దుర్ఘటనలో 19 మంది ప్రయాణికులు సజీవదహనమైనట్లు రాష్ట్ర హోంమంత్రి అనిత నిన్న ప్రకటించిన విషయం విదితమే. మొదట ఇది రోడ్డు ప్రమాదంగా భావించినా, ఎర్రిస్వామి వాంగ్మూలంతో ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై స్పష్టత వచ్చింది.

# 'మొంథా' తుపాను వస్తోంది...

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా ఈ నెల 28వ తేదీ సాయంత్రం కాకినాడ సమీపంలో 'మొంథా' తీవ్ర తుపానుగా తీరం దాటుతుందని, ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని అంచనా వేస్తున్నట్లు వివరించారు. దీని ప్రభావం శ్రీకాకుళం నుంచి తిరుపతి వరకు ఉంటుందని, 80 నుంచి 100 మిల్లీమీటర్ల మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ఇప్పటి నుంచే సమగ్ర సన్నాహక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

"ఈ విపత్తు సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడటం కంటే ముఖ్యమైనది ఏదీ లేదు. ప్రతి జిల్లా కలెక్టర్ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలి. తక్షణమే సహాయక చర్యలు చేపట్టేందుకు అవసరమైన వనరులను సమకూర్చుకోవాలి" అని చంద్రబాబు నిర్దేశించారు. తీరప్రాంత ప్రజలకు తుఫాన్ తీవ్రతపై అవగాహన కల్పించి, వారిని సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సూచించారు. పరిస్థితులను బట్టి విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించే అధికారాన్ని కలెక్టర్లకే అప్పగించారు. అన్ని ప్రధాన, మధ్య తరహా జలాశయాల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని, నీటి విడుదలను శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు స్పష్టం చేశారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే ప్రభావిత ప్రాంతాలకు తరలించి, సహాయక చర్యలకు సిద్ధంగా ఉంచాలన్నారు. కాకినాడలో 'హాస్పిటల్ ఆన్ వీల్స్' సేవలను అందుబాటులో ఉంచాలని ప్రత్యేకంగా సూచించారు.

ఆర్ అండ్ బీ, విద్యుత్, నీటిపారుదల, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, మొబైల్ టవర్స్, నిత్యావసరాల పంపిణీ వంటి అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాలకు ప్రత్యేకంగా ఇన్‌ఛార్జి అధికారులను నియమించి, క్షేత్రస్థాయిలో నష్ట నివారణ చర్యలను పర్యవేక్షించాలని ఆదేశించారు.

# ప్రాణ,ఆస్తినష్టం జరక్కుండా చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ముందస్తు జాగ్రత్త చర్యలతో అధికారులు తక్షణం సన్నద్ధ మవ్వాలని సూచించారు సీఎం చంద్రబాబు. అత్యవసర సేవలకు ఆటంకం లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని మార్గనిర్దేశర చేశారు. ఇవాళ(శనివారం) జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మేరకు 'మొంథా' తుపానుపై అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

మొంథా తుపానుపై అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. శనివారం టెలి, వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా అధికారులతో పవన్ కల్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు పవన్ కల్యాణ్. తుపాను కాకినాడ పరిసరాల్లో తీరం తాకే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలకు ఎప్పటికప్పుడూ సమాచారం తెలియజేస్తూ అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు రైతులకి ముందస్తు సమాచారం ఇవ్వాలని మార్గనిర్దేశం చేశారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్‌కి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో కాకినాడ వెళ్లి దగ్గరుండి సమీక్షిస్తానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అయితే, ఈ పరిస్థితుల్లో కాకినాడ వెళ్లవద్దని పవన్‌ను కోరారు అధికారులు. ఈ క్రమంలో తుపానును ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని కాకినాడ జిల్లా కలెక్టర్, యంత్రాంగాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. కాకినాడ పరిసరాల్లో తీరం దాటే అవకాశం ఉందన్న వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్, అధికారులతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సముద్రతీరం ఉన్న తుని, పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్ నియోజక వర్గాలతోపాటు తాళ్లరేవు మండలంపైనా తుపాను ప్రభావం ఉంటుందని వాతావరణశాఖ అంచనాల దృష్ట్యా.. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలన్నారు. తుపానుపై ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు.. తీర గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తుపాను సహాయ కేంద్రాల్లో ఆహారం, ఔషధాలు, పాలు సమకూర్చుకోవాలని, రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదల, పోలీస్, అగ్నిమాపక శాఖలతోపాటు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఉప్పాడ సమీపంలో తీరం కోతకు గురయ్యే ప్రాంతంలో మత్స్యకారులను అప్రమత్తం చేయాలన్నారు. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై ఉప ముఖ్యమంత్రి ఆరా తీశారు. రిజర్వాయర్ పూర్తి సామర్థ్యానికి చేరువగా నీటి నిల్వలు పెరుగుతున్నాయని, నీటిని వదిలేటప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ తెలిపారు. ముంపు పరిస్థితి వస్తే నీటిపారుదల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని, రైతులు, ప్రజలకి ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

### : సెల్ ఫోన్ దొంగలపై కాల్పులు జరిపిన డీసీపీ చైతన్య

హైదరాబాద్**అక్టోబర్ 25ప్రజా రిపబ్లిక్ న్యూస్**

హైదరాబాద్ నగరంలో కాల్పుల కలకలం రేగింది. శనివారం సాయంత్రం చాదర్‌ఘాట్ ప్రాంతంలో ఇద్దరు సెల్ ఫోన్ దొంగలపై సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ సాయి చైతన్య స్వయంగా కాల్పులు జరిపారు. తనపై కత్తితో దాడికి యత్నించడంతో ఆయన ఆత్మరక్షణ కోసం కాల్పులు జరపాల్సి వచ్చింది. ఈ ఘటనలో ఇద్దరు దొంగలకు గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే, డీసీపీ సాయి చైతన్య శనివారం సాయంత్రం నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమావేశం ముగించుకుని తిరిగి తన కార్యాలయానికి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. చాదర్‌ఘాట్ విక్టరీ ప్లే గ్రౌండ్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు ఒకరి నుంచి సెల్‌ఫోన్ లాక్కొని పారిపోవడాన్ని ఆయన గమనించారు. వెంటనే అప్రమత్తమైన డీసీపీ, తన గన్‌మెన్‌తో కలిసి వారిని పట్టుకునేందుకు వెంబడించారు. ఈ క్రమంలో దొంగల్లో ఒకరు డీసీపీపై కత్తితో దాడికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో జరిగిన తోపులాటలో డీసీపీ కిందపడిపోయారు. అనంతరం ఇద్దరు దొంగలు పారిపోయేందుకు ప్రయత్నించగా... డీసీపీ, గన్ మెన్ రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. దాంతో దొంగలు గాయపడి, పోలీసులకు పట్టుబడ్డారు. పోలీసులు ఇద్దరినీ అదుపులోకి తీసుకుని చికిత్స నిమిత్తం బంజారాహిల్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న సౌత్ ఈస్ట్ జోన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు



చేపట్టారు. స్వల్పంగా గాయపడిన డీసీపీ సాయి చైతన్యకు మలక్ పేట ఆసుపత్రిలో చికిత్స అందించారు.

పట్టుబడిన నిందితుడి నేర చరిత్రపై పోలీసులు ఆరా తీస్తున్నారు. విధి నిర్వహణలో డీసీపీ సాయి చైతన్య చూపిన చొరవ, ధైర్యాన్ని పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పోలీసు సిబ్బందికి సాంకేతికత పాత్ర అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

**నంద్యాల క్రైం, అక్టోబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయం నందు శనివారం జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు పోలీసు సిబ్బందిలో గల సృజనాత్మకత ఆలోచన శక్తిని వెలికితీయడం కొరకు ఆధునిక పోలీసులు వ్యవస్థ పట్ల అవగాహన పెంపొందించుకోవడానికి " ప్రస్తుత కాలంలో పోలీస్ వ్యవస్థలో సాంకేతికత పాత్ర అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో నంద్యాల సబ్ డివిజన్ నుండి 27 మంది పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది వ్యాసరచన, వక్తృత్వ పోటీల ద్వారా తమ అభిప్రాయాలను తెలియజేస్తూ సాంకేతికత పోలీసుల విధుల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. ఇది నేరాలను నివారించడం, గుర్తించడం, దర్యాప్తు చేయడంలో పోలీసుల సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతోందనీ,శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోసిస్తుందని క్రింది విధంగా వివరించారు. నేర నివారణ మరియు నిఘా గ్రామీణ, పట్టణాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా శాంతిభద్రతల పర్యవేక్షణ, ట్రాఫిక్ నిర్వహణ, నేరాల గుర్తింపు సులభం అవుతుంది. ఉదాహరణకు నంద్యాల జిల్లాలో వివిద పోలీసు స్టేషన్ లలో సీసీటీవీల ద్వారా నేరాలను అరికట్టడంలో మంచి ఫలితాలను సాధించారు. అదేవిదంగా పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడినప్పుడు, విపత్తుల సమయంలో, లేదా






నేరస్థులను ట్రాక్ చేయడానికి డ్రోన్లను ఉపయోగిస్తున్నారని ఇవి రియల్ టైమ్ ఏరియల్ ఫుటేజీని అందిస్తాయి, ఇది పరిస్థితులను అంచనా వేయడానికి ఉపయోగపడుతుంది. నేరస్తులను,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిని గుర్తించేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

**దర్యాప్తు, సాక్ష్యాల సేకరణ**

ఆధునిక నేర దర్యాప్తులో డిజిటల్ సాక్ష్యాల సేకరణ కీలకం. కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల నుండి సమాచారాన్ని సేకరించి, కోర్టులో సాక్ష్యంగా సమర్పించడం దీనిలో భాగం. ఇంటర్నెట్ ఆధారిత నేరాలైన సైబర్ స్టాకింగ్, ఆన్‌లైన్ మోసాలు, హ్యాకింగ్‌లను పరిష్కరించడానికి ప్రత్యేక సైబర్ క్రైమ్ యూనిట్లు పనిచేస్తున్నాయి. ఇవి అధునాతన ఫోరెన్సిక్ సాధనాలను ఉపయోగిస్తాయి. ముఖ్యమైన పండుగలు ఊరేగింపులు, వివిఐపి బందోబస్తు మొదలగు వాటిలలో సాంకేతికతను ఉపయోగించడం ద్వారా తప్పిపోయిన వారిని, నేరస్థులను గుర్తించడం పోలీసులకు సులభం అవుతుంది.

**ప్రజల భద్రత, సేవలు**

మహిళలు, విద్యార్థినుల భద్రత కోసం షి టీమ్స్ వంటి విభాగాలు మొబైల్ నెంబర్ల ద్వారా ఫిర్యాదులను స్వీకరిస్తున్నాయి. పెట్రోలింగ్ వాహనాల్లో జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో దగ్గరలో ఉన్న వాహనాలను పంపడం సులభం అవుతుంది తెలియజేశారు. ఈ వ్యాసరచన, వక్తృత్వ పోటీలు సాయుధ బలగల డిఎస్పీ శ్రీనివాసరావు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ మనోహర్, టీచర్లు కిరణ్ కుమార్ రెడ్డి, సుందర్ రావు, కె.వి సుబ్బారెడ్డి, నాగేంద్ర కుమార్‌ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# ముళ్ళపూడి ఎస్టి కాలనీ వాసులకు కొండంత అండగా వే ఫౌండేషన్ డా.పైడి అంకయ్య

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ముళ్ళపూడి ఎస్టి కాలనీ నందు సుమారు 60 కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి. గత వారం రోజులుగా కురుస్తున్నటువంటి విస్తారమైనటువంటి వర్షాల కారణంగా ఇబ్బంది పడుతున్నారని జనమాల గురవయ్య ద్వారా వే ఫౌండేషన్ వారికి సమాచారం అందించారు.వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పైడి అంకయ్య వెంటనే స్పందించి 60 కుటుంబాలకు సరిపడా బియ్యము కూరగాయలు పాలు బ్రెడ్ అందించారు. ఈ సందర్భంగా పైడి అంకయ్య మాట్లాడుతూ ప్రకృతి విపత్తు ఎప్పుడు జరిగినా కూడా వే ఫౌండేషన్ దాతల సహాయం ద్వారా సహాయ కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు.అలాగే ఈ కార్యక్రమానికి కూరగాయల్ని అందించిన రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ పిల్లలకి పాలు బ్రెడ్ అందించినటువంటి ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ తహసున్నిస్సా బేగంకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, మండల కార్యదర్శి శివకుమార్,ప్రజానాట్య మండలి కార్యదర్శి గురువయ్య, ఏఐఎస్ఎఫ్ ముని చందు,జనార్దన్,వే ఫౌండేషన్ సభ్యుడు అఖిల్ పాల్గొన్నారు.





# ఏ.కోడూరులో వైయస్సార్సీపి కోటి సంతకాల సేకరణ

**బండి ఆత్మకూరు,అక్టోబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):-** కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఇందులో భాగంగా శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు బండి ఆత్మకూరు మండలంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ముమ్మరంగా సాగిస్తున్నారు. శనివారం మండలంలోని ఏ.కోడూరు గ్రామంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు రచ్చబండ కార్యక్రమం ఏర్పాటుచేసి ప్రజలతో సంతకాల సేకరణ నిర్వహించారు. అలాగే కడమల కాల్వ గ్రామంలో మండల ఉపాధ్యక్షులు రాగల రమణ కోటి సంతకాల సేకరణలో భాగంగా ప్రజలతో సంతకాలు చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచిత వైద్యం, పేద విద్యార్థులకు ఉచితంగా వైద్య విద్యా కోర్సు అందించేందుకు వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలనే ప్రతిపాదన తీసుకురావడం పేద ప్రజలకు తీవ్ర అన్యాయం చేసే అంశమన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ తాము చేపట్టిన కోటి సంతకాల సేకరణకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రవేటీకరణ ప్రతిపాదన ఆపకపోతే ప్రజల పక్షాన పోరాటం ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. కూటమి ప్రభుత్వానికి ప్రజా శ్రేయస్సు కంటే పార్టీ నాయకుల సంక్షేమమే ముఖ్యమని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, తమ్మి రెడ్డి,శ్రీరామ్ రెడ్డి, రమణ, పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కళాకారుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుదాం

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 25)**

ప్రజా కళాకారుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం కొనసాగించాల్సిన అవసరం ఉందని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వి. నాగరాజు, సిపిఐ నగర కార్యదర్శి పి. రామకృష్ణారెడ్డి అన్నారు. స్థానిక సి.ఆర్. భవన్‌లో నిర్వహించిన ప్రజానాట్యమండలి జిల్లా జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ప్రజల కోసం పనిచేసే కళాకారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కళాకారుల గుర్తింపు కార్డులు, పెన్షన్లు, ఇంటి స్థలాలు, బస్సు రాయితీలు తక్షణమే అమలులోకి తేవాలని వారు డిమాండ్ చేశారు. వృద్ధ కళాకారులకు ప్రస్తుతం ప్రభుత్వం 55 ఏళ్ల వయసు తర్వాతే పెన్షన్ ఇస్తోందని, దానిని 50 ఏళ్లకు తగ్గించాలని సూచించారు. కర్నూలు నగరంలో ప్రభుత్వమే ఒక కళాక్షేత్రం నిర్మించాల్సిన అవసరం ఉందని వారు






పేర్కొన్నారు. గతంలో పాత బస్టాండ్ వద్ద ఉన్న ఆడిటోరియం తొలగించబడినప్పటి నుండి కళాకారులు ప్రదర్శనలు నిర్వహించేందుకు సరైన వేదిక లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాజు విహార్ వద్ద భాస్కర్‌రెడ్డి కళాక్షేత్రానికి శంకుస్థాపన జరిగి కూడా ఇప్పటివరకు నిర్మాణం పూర్తికాలేదని వారు గుర్తు చేశారు. అనేకసార్లు ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌లకు అర్జీలు సమర్పించినా ఫలితం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ డిమాండ్ల సాధన కోసం నవంబర్ 12 (బుధవారం) కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కర్నూలు నగరంలోని అన్ని కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి నగర అధ్యక్షులు శ్రీనివాసులు, నగర కార్యదర్శి శివ, అధ్యక్షులు మాణిక్యం, నాయకులు మల్లి, హుస్సేన్, కళాకారిణులు మునెమ్మ, వరలక్ష్మి, అపర్ణ, జ్యోతిబాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఉద్యోగం సాధించే వరకు కృషి చేస్తాం

## మంత్రి సత్యకుమార్ యాదవ్

### విద్యార్థులకు ఉచిత బ్యాంకింగ్ కోచింగ్..12 మంది ఎంపిక

**శ్రీ సత్యసాయి ధర్మవరం, అక్టోబర్ 25,(రిపబ్లిక్ న్యూస్):** నియోజకవర్గంలోని ప్రతి విద్యార్థి ఉద్యోగం సాధించేలా కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. గత నెల 16 న సంస్కృతి సేవా సంస్థ ఆధ్వర్యంలో గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ సహకారంతో ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శిక్షణ అర్హత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు 120 మంది విద్యార్థులు హాజరయ్యారు. అందులో ప్రతిభ ఆధారంగా 12 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. అనంతరం వారికి బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్‌లో ఉచితంగా శిక్షణ పొందే అవకాశం కల్పించారు. శనివారం ఎంపికైన విద్యార్థులకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ %-% ప్రతి విద్యార్థి జీవితంలో ఒక లక్ష్యం ఉండాలి. ఉద్యోగం సాధించేంతవరకు విశ్రమించకూడదన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో చదివిన ప్రతిభావంతులైన విద్యార్థులు ఉద్యోగాలలో స్థిరపడేలా అన్ని విధాల సహాయం చేస్తామన్నారు. విద్యార్థుల కలలు నిజమయ్యే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ధర్మవరం నియోజకవర్గాన్ని విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో సంస్కృతి సేవా సంస్థ చేస్తున్న సేవలను మంత్రి సత్యకుమార్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి సేవా సమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసరెడ్డి, గురు రాఘవేంద్ర కోచింగ్ సెంటర్ శ్రయవేల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# అనస్థీషియాలో ఆల్ట్రాసౌండ్ ఆధునిక స్కిల్స్ పై అప్‌డేషన్

## కె.యం.సి అనస్థీషియా విభాగం ఆధ్వర్యంలో ఫోకస్ పల్స్ 2025" హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ప్రారంభం

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 25)**

వైద్యులు తమ నైపుణ్యాలను నిరంతరం ఆధునికరించుకుంటూ ఉండాలని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ %d% కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ అన్నారు.

శనివారం కర్నూలు మెడికల్ కాలేజీ మోర్టాన్ స్కిల్ ల్యాబ్‌లో, అనస్థీషియాలజీ విభాగం మరియు కర్నూల్ సొసైటీ ఆఫ్ అనస్థీషియాలజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల హాండ్స్ ఆన్ ట్రైనింగ్ కార్యక్రమం ఫోకస్ పల్స్ 2025 ను ఆమెప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ చిట్టి నరసమ్మ మాట్లాడుతూ ప్రతి వైద్యుడు నిత్య విద్యార్థి. వైద్య రంగంలో జరుగుతున్న నూతన ఆవిష్కరణలను అందిపుచ్చుకోవడం ద్వారా మరింత కచ్చితత్వంతో రోగులకు మెరుగైన సేవలు అందించవచ్చు,అని పేర్కొన్నారు. అడిషనల్ డీఎమ్ఈ %d% సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,అనస్థీషియా విభాగం ప్రాధాన్యత వెలకట్టలేనిది. ప్రతి సర్జరీ అనస్థీషియా వైద్యుల సహకారంతోనే విజయవంతమవుతుంది. అల్ట్రాసౌండ్ సాంకేతికతతో మరింత ఖచ్చితమైన వైద్యసేవలు అందించవచ్చు," అన్నారు.రెండు రోజుల ఈ శిక్షణలో లంగ్ %d% ఎయిర్‌వే యుఎస్‌జీ, ఫ్లూయిడ్ రెస్పాన్సివ్నెస్, అప్పర్ %d% లోయర్ లింబ్స్, ట్రంకల్ బ్లాక్స్, టి.టి.ఇ వంటి ఆధునిక అంశాలపై నిపుణులు ప్రత్యక్ష హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనస్థీషియా విభాగాధిపతి %d% ఛైర్మన్ డా. విశాల, వైస్ ఛైర్మన్ డా. రామ్ శివ నాయక్, సెక్రటరీ జయదేవ్ రాథోడ్, ఏపీఎంసీ అబ్జర్వర్ డా. రాజేష్ (ఫార్మకాలజీ), కర్నూల్ సొసైటీ ఆఫ్ అనస్థీషియా ప్రెసిడెంట్ డా. సుదీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






# ప్రజా చైతన్య గర్జన కోటి సంతకాల సేకరణ

**-జగనన్న ఆశయాల కోసం ప్రజల ఏకమైన శక్తి -ఎమ్మిగనూరులో రచ్చబండ**

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 25( రిపబ్లిక్ న్యూస్ )**రాష్ట్ర ప్రజల ఆరోగ్య మరియు విద్య రంగాలను బలహీనపరచే కూటమి ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన "ప్రభుత్వ వైద్య కళాశాలలను రక్షించుకుందాం"-%కోటి సంతకాల రచ్చబండ" ఉద్యమం ఎమ్మిగనూరు మండలంలో జోరుగా కొనసాగుతోంది.

ఈ కార్యక్రమానికి శ్రీమతి బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ , రాష్ట్ర కార్యదర్శి శ్రీ కె. ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి మండల కన్వీనర్ శ్రీ బి.ఆర్. బసిరెడ్డి , నియోజకవర్గ స్థాయి నాయకులు శ్రీ కె.ఆర్. మురహరి రెడ్డి ఎమ్మిగనూరు మండలం లోని కోటేకల్ మరియు దేవిబెట్ట గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించారు.ప్రజల హక్కుల రక్షణ కోసం ప్రారంభమైన ఈ ఉద్యమం కేవలం సంతకాల సేకరణకే పరిమితం కాకుండా, పేదల భవిష్యత్తును కాపాడే మండల స్థాయి ప్రజా చైతన్య ఉద్యమంగా మారింది. గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రజలు, యువకులు, మహిళలు పాల్గొని జగనన్న పాలనలో సాధించిన వైద్య విద్యా విప్లవాన్ని కాపాడాలనే సంకల్పం వ్యక్తం చేశారు. ప్రతి సంతకం ఒక నిరసన స్వరం, ప్రతి పేరు ఒక చైతన్య జ్యోతి అయ్యింది.ప్రజలు, యువత, విద్యార్థులు, పార్టీ కార్యకర్తలంతా ఈ ఉద్యమంలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీమతి బుట్టా రేణుక గారు పిలుపునిచ్చారు."ప్రతి గ్రామం, ప్రతి బూత్‌లో ప్రజా చైతన్యం రగిలించాలి, పేదల కలలను కాపాడాలి, వైద్య విద్యా వైభవాన్ని జగనన్న ఆశయాల స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలి" అని ఈ సందర్భంగా బుట్టా రేణుక పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు బి బసిరెడ్డి, జిల్లా చేనేత అధ్యక్షులు ఎంకె శివప్రసాద్, ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్, కోటేకల్ సర్పంచ్ లక్ష్మన్న, కొట్టేకల్ మాజీ సర్పంచ్ తాయన్న, ఎంపిటిసి నాగరాజు, పెద్ద తాయన్న, గడ్డం తిక్కన్న, తిమ్మప్ప, రామాంజని, గడ్డం నరసన్న,గడ్డం రాఘవేంద్ర, గడ్డం నరసింహులు, తాయన్న, సోమన్న, బసాపురం మునిస్వామి, ఈడిగ ఈరన్న, ఈడిగ ఉరుకుందు, ఈడిగ ఈరన్న, దేవిబెట్ట నరసింహారెడ్డి,నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు ఎన్ ఎండి షరీఫ్, జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి కదిరికోట రాజ్ కుమార్, సోషల్ మీడియా సభ్యులు జస్వంత్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు సిబ్బందికి వ్యాసరచన వక్తృత్వపు పోటీలు

**అనంతపురం క్రైమ్, అక్టోబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో పోలీసు అధికారులు, సిబ్బందికి "ప్రస్తుత కాలంలో పోలీసు వ్యవస్థలో సాంకేతికత పాత్ర" అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా .. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందిలో గల సృజనాత్మకత ఆలోచన శక్తిని వెలికితీయడం కోసం ఆధునిక పోలీసు వ్యవస్థ పట్ల అవగాహన పెంపొందించుకోవడానికి వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ ల నుండి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది వ్యాసరచన, వక్తృత్వ పోటీల ద్వారా తమ అభిప్రాయాలను తెలియజేస్తూ సాంకేతికత పోలీసుల విధుల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. ఇది నేరాలను నివారించడం, గుర్తించడం, దర్యాప్తు చేయడంలో పోలీసుల సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతోందనీ, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని క్రింది విధంగా వివరించారు. నేర నియంత్రణ, నిఘా గ్రామీణ, పట్టణాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా శాంతిభద్రతల పర్యవేక్షణ, ట్రాఫిక్ నిర్వహణ, నేరాల గుర్తింపు సులభం అవుతుంది. అదేవిదంగా పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడినప్పుడు, విపత్తుల సమయంలో, లేదా నేరస్థులను ట్రాక్ చేయడానికి డ్రోన్లను



ఉపయోగిస్తున్నారని ఇవి రియల్ టైమ్ ఏరియల్ ఫుటేజీని అందిస్తాయి. ఇది పరిస్థితులను అంచనా వేయడానికి ఉపయోగపడుతుంది, నేరస్తులను,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిని గుర్తించేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

**దర్యాప్తు మరియు సాక్ష్యాల సేకరణ**

ఆధునిక నేర దర్యాప్తులో డిజిటల్ సాక్ష్యాల సేకరణ కీలకం. కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు, మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల నుండి సమాచారాన్ని సేకరించి, కోర్టులో సాక్ష్యంగా సమర్పించడం దీనిలో భాగం. ఇంటర్నెట్ ఆధారిత నేరాలైన సైబర్ స్టాకింగ్, ఆన్‌లైన్ మోసాలు, మరియు హ్యాకింగ్‌లను పరిష్కరించడానికి ప్రత్యేక సైబర్ క్రైమ్ యూనిట్లు పనిచేస్తున్నాయి. ఇవి అధునాతన ఫోరెన్సిక్ సాధనాలను ఉపయోగిస్తాయి.ముఖ్యమైన పండుగలు ఊరేగింపులు , వి వి ఐ పి బందోబస్తు మొదలగు వాటిలలో సాంకేతికతను ఉపయోగించడం ద్వారా తప్పిపోయిన వారిని,



నేరస్థులను గుర్తించడం పోలీసులకు సులభం అవుతుంది.

**ప్రజల భద్రత మరియు సేవలు**

మహిళలు మరియు విద్యార్థినుల భద్రత కోసం శక్తి టీమ్స్ వంటి విభాగాలు మొబైల్ నంబర్ల ద్వారా ఫిర్యాదులను స్వీకరిస్తున్నాయి. పెట్రోలింగ్ వాహనాల్లో జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో దగ్గరలో ఉన్న వాహనాలను పంపడం సులభం అవుతుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐ లు పవన్ కుమార్, మధు, ఆర్ ఎస్ ఐ లు బ్రాహ్మాన్, మగ్బూల్ , రమేష్ నాయక్ మరియు జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పొజిషన్ సర్టిఫికెట్లు త్వరగా వచ్చేలా చూడండి

**వచ్చే నెల 5లోగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ సర్వే పూర్తి చేయాలి**

**హౌసింగ్, రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**

**గృహ నిర్మాణ శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే**

**ఇళ్లు నిర్మించుకోని వారికి పట్టాలు రద్దు అంశంపై చర్చ**



**అనంతపురం రాప్తాడు, అక్టోబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** స్వంత స్థలము కలిగివుండి ప్రభుత్వం ద్వారా ఇళ్లు నిర్మించుకునే వారికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడంలో ఆలస్యం జరుగుతోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. దీనిపై తహసీల్దార్లు వేగంగా స్పందించి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆమె ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖపై ఎమ్మెల్యే పరిటాల సునీత సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల గృహ నిర్మాణ శాఖ పి.డిలు, ఈ.ఈలు డి.ఈలు, ఏ.ఈలు పాల్గొన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ వెరిఫికేషన్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన%-% బి.ఎల్.సి. హౌసింగ్ కార్యక్రమం, ఎన్టీఆర్ హౌసింగ్ 2016 నుండి 2019 వరకు పెండింగ్ లో ఉన్న ఇళ్లను మొబైల్ యాప్ లో సర్వే చేయటం, 2021 నుంచి 2024 వరకు మంజూరై పూర్తైనవి, ఇంకా పనులు జరుగుతున్నవి. అసలు ఇళ్లే నిర్మించుకోని వారు ఎంత మంది ఉన్నారు వంటి అంశాల గురించి చర్చించారు. ప్రస్తుతం హౌసింగ్ విభాగంలో సర్వే జరుగుతున్న విషయంపై ప్రధానంగా చర్చించారు. ఇందులో తహసీల్దార్ల నుంచి పొజిషన్ సర్టిఫికెట్ ఆలస్యమవుతోందని కొందరు అధికారులు తెలిపారు. ఈ సమస్యను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని, ఆన్ లైన్ లో సర్టిఫికెట్ త్వరగా వచ్చేలా చూస్తామన్నారు. సర్వే విషయంలో సచివాలయ సిబ్బంది వేగంగా పని చేసేలా ఎంపీడీఓలు, రెవెన్యూ, హౌసింగ్ విభాగం అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. నవంబర్ 5వ తేదీ లోగా సర్వే పూర్తి కావాలన్నారు. గత ప్రభుత్వంలో ఇంటి పట్టాలు తీసుకున్నా, ఇప్పటి వరకు ఇళ్లు నిర్మించుకోని వారి వివరాల గురించి ఆరా తీశారు. ఈ పట్టాలు రద్దైతే కొత్తవారికి ఇచ్చే అవకాశం ఉంటుందని, ఈ అంశంపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మరోవైపు ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద ఇళ్ల నిర్మాణాలకు రూ.1.50 లక్షలు మాత్రమే ఇస్తున్నారని, ఇది ఏమాత్రం సరిపోవడం లేదన్న అభిప్రాయం లబ్ధిదారుల్లో ఉందన్నారు. ఈ మొత్తాన్ని పెంచేలా ప్రభుత్వం దృష్టికితీసుకెళ్తామన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ 2.0 పథకము క్రింద అర్హులైన లబ్దిదారులు ఆవాస్ ప్లస్ 2024 మొబైల్ యాప్ లో ఇంజినీరింగ్ అసిస్టెంట్ ద్వారా నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దీనిపై తగిన ప్రచారం జరగాలన్నారు. ఆ దిశగా అధికారులు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# బడికి వెళ్ళేందుకు విద్యార్థులు ఫీట్లు

**-200 మంది విద్యార్థులకు ఒకటే బస్సు -బడికి వెళ్లేందుకు విద్యార్థులకు నరకాయతన**

**-ఆర్టీసీ అధికారులు మరో బస్సును ఏర్పాటు చేయాలని డిమాండ్**






**అనంతపురం(కళ్యాణదుర్గం),అక్టోబర్ 25,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులు చదువుకోవాంటేనే తమ ప్రాణాలను పణంగా పెట్టాల్సి వస్తుందని, పిల్లలు ప్రాణాలు అంటేనే ఆర్టీసీ అధికారులకు లెక్కలేకపోతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుంచి వందల మంది విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడం కోసం కళ్యాణదుర్గం పట్టణానికి వస్తుంటారు. అయితే చదువుకోవడానికి పట్టణానికి రావాలంటే మాత్రం తమ ప్రాణాలకు అరచేతిలో పెట్టుకొని రావాల్సిందే నంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తు న్నారు. వివరాలలోకి వెళితే ... కంబదూరు మండలం పి. వెంకటాంపల్లి బస్టాండ్ వద్ద వందలాది మంది బస్సు ఎక్కడానికి సిద్ధంగా ఉన్న విద్యార్థుల దృశ్యం ప్రత్యక్ష సాక్ష్యం. ఇంతమంది విద్యార్థులకు ఒకే ఒక్క బస్సు సర్వీసు ఉండటంతో బస్సు కిక్కిరిసి పోయి ఊపిరి తీసుకోవడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగానే విద్యార్థులు,మహిళలకు ఉచిత బస్సు పథకం కల్పించి లబ్ది చేకూర్చారు కానీ రాష్ట్ర భవిషత్తు విద్యార్థుల చేతుల్లోనే అన్న జ్ఞానాన్ని మరిచిన అధికారులు విద్యార్థుల కష్టాలను గాలికి వదిలేసి చోద్యం చూస్తూ అధికారులు తమకు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అదనపు బస్సు కేటాయించండని ఎన్ని సార్లు ఆర్టీసీ అధికారులను కోరినా తమకేమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని అధికారుల నిర్లక్ష్యం వైఖరి పై మండిపడుతున్నారు. అదనపు బస్సు కేటాయించి, విద్యార్థుల సుగమన ప్రయాణానికి నాంది పలకాలని జిల్లా కలెక్టర్, నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబును కోరారు. ఉదయం, సాయంత్రం స్కూల్, కళాశాల సమయానికి విద్యార్థుల సమయాలకు అనుగుణంగా అదనపు బస్సును కేటాయించి సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మండిపడుతున్నారు.



**ఆర్టీసీలో ప్రయాణం అంటేనే విద్యార్థులకు నరకయాతన**

ఈ సందర్భంగా విద్యార్థి తండ్రి పూజారి రాజు మాట్లాడుతూ .. విద్యార్థులకు అనుగుణంగా ఆర్టీసీ అధికారులు మరో బస్సును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు స్కూల్లకు, కళాశాలలకు వెళ్లాలంటే వందలాది మంది విద్యార్థుల మధ్య నరకయాతన ప్రయాణం చేయాల్సి వస్తోందని విద్యార్తి తండ్రి రాజు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులుకు ఎన్ని సార్లు విన్నవించినా నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని తెలిపారు. అంతేకాక ఆర్టీసీ డిపో మేనేజర్ కి ఎన్ని సార్లు విన్నవించినా కనీసం తమ గోడును వెళ్లబోసుకుందామని ఫోన్ చేసిన కూడా కనీసం ఫోన్ ద్వారా కూడా స్పందించకపోవడం హాస్యాస్పదం. విద్యార్థుల ప్రాణాలంటే ఆర్టీసీ అధికారులకు లెక్కలేదని ఆయన మండిపడ్డారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తే ఆందోళనలు చేపడతామని తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 25,(రిపబ్లిక్ న్యూస్):** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో రాష్ట్ర స్థాయి కు గేమ్స్ సెలెక్షన్ జరిగినాయి అందులో జడ్.పి.హెచ్.ఎస్ సోగనూరు రోడ్ ఎమ్మిగనూరు నుండి 4 గురు పిల్లలు రాష్ట్ర స్థాయి కి ఎన్నిక అవడం జరిగింది ఈ క్రింది ఎన్నిక అయిన విద్యార్థులను ఆ స్కూల్ యొక్క హెడ్మాస్టర్ మరియు స్టాఫ్ క్రీడాకారులను అభినందించారు ఫుట్బాల్ నుండి కదిరి కోట చంద్ర ప్రకాష్ తండ్రి కదిరి కోట సాలేము%దీ% బీమేష్ హాకీ జాతీయ క్రీడ అయిన హాకీ నుండి అలానే బాలికల్లో బి చంద్రిక మరియు బి పూజిత వీరిని హెడ్ మాస్టర్ అయిన ఎం రఘు మరియు స్టాఫ్ అందరూ పీడీ ప్రశాంతి ను రామన్నలను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూలు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గ్రౌండ్లో డబ్బా నిర్మాణాల తొలగింపు హర్షణీయం.

**ఎమ్మిగనూరు, అక్టోబర్, 25,(రిపబ్లిక్ న్యూస్):** ఎమ్మిగనూరు మున్సిపాలిటీ వీవర్స్ కాలనీ ప్లే గ్రౌండ్లో గతంలో వేసిన డబ్బా నిర్మాణాలు తొలగించింది. వీవర్స్ కాలనీ ప్లేగ్రౌండ్ కాలనీ లేఅవుట్ వేసిన నాటినుండి మున్సిపాలిటీ ప్లే గ్రౌండ్ గా మార్క్ చేయబడి ఉంది. దీనిపై కన్నేసిన గత వైసిపి నాయకులు గ్రౌండ్ చుట్టూ డబ్బా నిర్మాణాలు చేపట్టి కోట్లలో వసూలు చేయాలని నిర్ణయించుకున్నారు. దీంతో వైడబ్ల్యుసిఎస్ ఆధ్వర్యంలో డబ్బా నిర్మాణాలు చేపట్టారు. అప్పటినుండే నేను అది అక్రమమని డబ్బా నిర్మాణాలను ఆపాలని కమిషనర్ కు కలెక్టర్ కు ఫిర్యాదులు పంపాను. కానీ కమిషనర్ నిర్లక్ష్యం కారణంగా డబ్బా నిర్మాణాలు జరిగిపోయాయి. వాటిపై మున్సిపాలిటి కోర్టుకి వెళ్లాల్సి వచ్చింది. వైడబ్ల్యుసిఎస్ పై నేను వేసిన ఒక కేసులో అప్పటి మున్సిపల్ కమిషనర్ మక్బూల్ అహ్మద్ ఈ ప్లేగ్రౌండ్ మునిసిపాలిటీ దేనని



కోర్టుకి చెప్పడం జరిగింది. ఇందుకు వైడబ్ల్యుసిఎస్ అభ్యంతరం చెప్పలేదు. ఇన్ని ఆధారాలు వున్నా మున్సిపాలిటి సకాలంలో చర్యలు తీసుకోలేదు. దాదాపు 100 కోట్ల విలువైన స్థలం విషయంలో మున్సిపాలిటి నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరం. మున్సిపాలిటి, ప్రభుత్వ స్థలాల ఆక్రమణ విషయంలో మున్సిపాలిటి నిర్లక్ష్యం చేయకూడదు. వంకలు, వాగులు ఆక్రమణకి గురై నివాసిత ప్రాంతాలు ముంపుకి గురవుతున్నా మున్సిపాలిటీ నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తుంది. ప్లే గ్రౌండ్ లోని డబ్బాలను తొలగించిన విధంగానే వంకల ఆక్రమణలను, పాలస్టోర్ వద్ద వేసిన అక్రమ డబ్బాలను కూడా తొలగించాలి. ప్లే గ్రౌండ్ లో వేసిన డబ్బా నిర్మాణాలను తొలగించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అక్రమణాల విషయాలపై మున్సిపాలిటీ ఇదే ధోరణి కొనసాగించాలన్నారు.

# బిటి రోడ్డును ప్రారంభించిన మంత్రి సత్య కుమార్

**గ్రామీణాభివృద్ధి మా ధ్యేయం - సత్యకుమార్**



**శ్రీ సత్యసాయి బత్తలపల్లి, అక్టోబర్ 25,(రిపబ్లిక్ న్యూస్):** ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలంలోని డి. చెర్లోపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పత్యాపురం గ్రామం నుండి పత్యాపురం తండా వరకు నిర్మించిన కొత్త బిటి రోడ్డును మంత్రి సత్యకుమార్ యాదవ్ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ,.... స్వతంత్రం వచ్చినప్పటినుండి రహదారి లేక ఇబ్బందులు పడుతున్న పత్యాపురం గ్రామం, పత్యాపురం తండా ప్రజల అవసరాల నిమిత్తం ఈ బిటి రహదారి నిర్మించి, ప్రజల వినియోగానికి అందించడం ద్వారా తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ రహదారి మొత్తం పొడవు 1060 మీటర్లు ఉండగా, రూ.85.00 లక్షల అంచనా వ్యయంతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్మాణం పూర్తి చేయబడిందన్నారు. పత్యాపురం గ్రామం నుండి పత్యాపురం తండా వరకు ఈ బిటి రహదారి చాలా కాలంగా గ్రామ ప్రజల ఆకాంక్షగా ఉండేదని, ఇప్పుడు ఈ రహదారి నిర్మాణం పూర్తికావడంతో తండా ప్రాంత ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామానికీ నాణ్యమైన మౌలిక వసతులు అందించేందుకు కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. అదేవిధంగా గ్రామీణాభివృద్ధి అనేది ఎన్డీఏ కూటమి ప్రభుత్వం యొక్క ప్రాధాన్యతన్నారు. నియోజక వర్గంలో ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు పంచాయతీరాజ్ శాఖ, స్థానిక ప్రజా ప్రతి నిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేస్తున్నా మన్నారు. ప్రజలకు ఉపయోగకరమైన రహదారులు, తాగునీరు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు అందించడం మా ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, సర్పంచు రమాదేవి, బిజెపి అధ్యక్షులు భాస్కర్, కన్వీనర్ నారాయణరెడ్డి, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, ఉప సర్పంచ్ సత్యం, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, మేడ సారి అశోక్, కూటమి నాయకులు కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ రూ.61.55 లక్షల చెక్కుల పంపిణీ

**ప్రజా ఆరోగ్యమే మా ప్రాధాన్యత - సత్యకుమార్ యాదవ్**



**శ్రీ సత్యసాయి బత్తలపల్లి, అక్టోబర్ 25,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో రెండు ముఖ్యమైన సామాజిక సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మొదటగా, ధర్మవరం ప్రాంతానికి చెందిన 25 మంది మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న రోగులను సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో మోకాళ్ల శస్త్రచికిత్స కోసం బెంగళూరులోని వైదేహి హాస్పిటల్‌కు ప్రత్యేక బస్సు ద్వారా పంపించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ రోగులకు శస్త్రచికిత్స ఖర్చులు సహా అన్ని వైద్య సదుపాయాలను సంస్కృతి సేవా సమితి ట్రస్ట్ పూర్తిగా భరిస్తుందన్నారు. ప్రజలకు ఉచిత వైద్య సహాయం అందించడంలో సంస్కృతి సేవా సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. మోకాళ్ల నొప్పులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు కొత్త ఆశను కలిగిస్తుందని, రోగులు త్వరగా కోలుకుని ఆరోగ్యవంతమైన జీవితం వైపు అడుగులు వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం అదే వేదికపై మంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గానికి చెందిన 56 మంది లబ్ధిదారులకు రూ.61.55 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,... పేద మధ్యతరగతి ప్రజలు అనారోగ్యం బారిన పడినప్పుడు వారిపై భారంగా మారుతున్న వైద్య ఖర్చులను మేము గమనిస్తున్నామన్నారు. అందుకే ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి సహాయనిధి, ఎల్ఓసిల ద్వారా వైద్య సహాయాన్ని అందిస్తున్నామన్నారు. ఇప్పటికే రూ.6.47 కోట్లకు పైగా ఆర్థిక సహాయంఅందించామన్నారు. ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యమైనది. కూటమి ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యమే ప్రథమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ఈ కార్యక్రమాల్లో వైదేహి హాస్పిటల్ డాక్టర్స్ లోకేష్ భరణి, శ్రేయాస్, సుచేంద్ర, నర్సింగ్ స్టాఫ్ సంకేష్, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 2 వారాల్లో టిడ్కో ఇళ్ల పనులు పునఃప్రారంభం కావాలి

**మార్చి చివరి నాటికి వీలైనన్ని ఇళ్లు సిద్ధం చేయాలి -అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**



**అనంతపురం (హౌసింగ్), అక్టోబర్ 25,(రిపబ్లిక్ న్యూస్):** 2 వారాల్లోపు అనంతపురం నగర శివారులోని చిన్మయనగర్ వద్ద టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులు పునఃప్రారంభం కావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. అనంతపురంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శనివారం హౌసింగ్, టిడ్కో, మున్సిపల్, పబ్లిక్ హెల్త్ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇటీవల టిడ్కో ఇళ్లను పరిశీలించిన అక్కడున్న పరిస్థితుల గురించి అధికారులతో చర్చించారు. ఇప్పటికే 34 బ్లాక్స్ లో పూర్తి స్థాయిలో నిర్మాణాలు జరిగినట్టు చెప్పారు. కాంట్రాక్టర్లు ఇంకా పనులు ప్రారంభించడం ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ఆరా తీశారు. వచ్చే రెండు వారాల్లోపు కచ్చితంగా పనులు ప్రారంభం కావాలన్నారు. మార్చి చివరి నాటికి వీలైనన్ని ఎక్కువ ఇళ్లు పూర్తి కావాలన్నారు. ఇప్పటికే లబ్ధిదారులు చాలా నష్టపోయారని.. ఇంకా ఆలస్యం సరికాదన్నారు. సబ్ స్టేషన్ లు, ఎలక్ట్రికల్ పోల్స్, ట్రాన్స్ ఫార్మర్లు సిద్ధం చేయాలన్నారు. అదే సమయంలో సీసీ రోడ్స్, డ్రైనేజీలు ఇతర మౌళిక సదుపాయాలపై దృష్టి సారించాలన్నారు. మరోవైపు అమృత్ 2.0 స్కీం కింద నగరంలో చేపట్టాల్సిన పనులపై సమీక్ష చేశారు. నీటి సరఫరా, డ్రైనేజీ ఇతర పనుల గురించి చర్చించారు. కాలనీల్లో ఎక్కడా నీటి సమస్యలు లేకుండా చూడాలని.. ఈ పథకం కింద నిధులు వస్తున్న నేపథ్యంలో పనులపై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు.

# లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**-డా.ఈ.బీ.దేవి. డి యం ఎచ్ ఓ**



**అనంతపురం వైద్యం, అక్టోబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డాక్టర్ ఇ.బి దేవి అధ్యక్షతన పి.సి.పి.ఎన్.డి.టి యాక్ట్ అమలుపై జిల్లాస్థాయి సలహా సంఘ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం పగడ్బందీగా అమలు చేయడం జరుగుతున్నదని అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లో నిర్వహిస్తున్న చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ చట్టాన్ని సజావుగా అమలు చేయడానికి సలహా సంఘం సభ్యులు చేసిన సూచనలను జిల్లా కలెక్టర్ ఆమోదముతో తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్లు అందరూ తమకు కేటాయించిన స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసి వాటి పనితీరుపై నివేదకులు సమర్పించాలని ఆదేశించారు. ఆడపిల్లలను కాపాడండి అను నినాదంతో ముమ్మర ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆరోగ్యశాఖ పర్యవేక్షిక సిబ్బంది గృహ దర్శనాలు చేసి ముఖ్యంగా ఆడపిల్లలు గల తల్లిదండ్రులకు బాల్యవివాహాల వలన, టీనేజ్ ప్రెగ్నెన్సీల వలన కలుగు ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కుమార్, డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, డాక్టర్ జయలక్ష్మి, ప్రోగ్రాం ఆఫీసర్లు, డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ దివ్య, డాక్టర్ దుర్గేష్ ఆర్డిటి, రామ్మోహన్ స్వచ్ఛంద సంస్థ, డెమో, ఈ,నాగరాజు, ఎం త్యాగరాజు, హెచ్ ఇ ఇ ఓ, డిప్యూటీ హెచ్ఈఓ , గంగాధర్, వేణుగోపాల్, వెంకటేష్ , కిరణ్ , శ్రీకాంత్, ఐసిడిఎస్ సంధ్యారాణి, లీగల్ కన్సల్టెంట్ ఆషారాణి, పాల్గొన్నారు,

# తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న డాక్టర్ జగన్మోహనరావు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్25 (రిపబ్లిక్ న్యూస్)** తిరుమల శనివారం నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు తెల్లవారుజామున తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ని దర్శించు కున్నారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు పారుపల్లి హరిబాబు, చిరుమామిళ్ల అశోక్ బాబు పాల్గొన్నారు. వెంకటేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరికీ శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు కలగాలని డాక్టర్ జగన్మోహన రావు ఆకాంక్షించారు.

# రైతుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న నందిగామ మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్25 (రిపబ్లిక్ న్యూస్)** ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు పట్టణ పరిధి లోని బాబు జగజ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ నందు వ్యవసాయ శాఖ వారి సౌజన్యం తో, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన ఆధ్వర్యంలో రైతుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నందిగామ మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి పాల్గొని రైతులకు మార్గదర్శక సూచనలు అందించారు. ఆమె మాట్లాడుతూ ం రైతులు ఆధునిక పద్ధతుల్లోవ్యవసాయం చేయడం ద్వారా దిగుబడులు పెంచుకోవాలని, ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, సిబ్బంది, రైతులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబరు25 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట మండలం, పోచంపల్లి గ్రామానికి చెందిన యలగాల వెంకట నరసమ్మ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ శస్త్రచికిత్స కోసం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకువెళ్ళారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, తమ సిఫార్సు లేఖ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం అందించవల సిందిగా విజ్ఞప్తి చేశారు. దాంతో ప్రభుత్వం నుండి 2,00,000 రూపాయల మంజూరైంది. ఈ మొత్తాన్ని ఎమ్మెల్యే స్వయంగా తమ నివాసంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పింగళ రామకృష్ణారెడ్డి, కామిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చింతారెడ్డి వెంకట నర్సిరెడ్డి, గొర్రెపాటి సుబ్బారావు, పులగంరాంబాబు, గోళ్ళ నాగరాజు, కనపర్తి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డెల్లీలో ఏపీ భవన్‌లో డా.అర్జా శ్రీకాంత్ కుమారుడి వివాహ రిసెప్షన్ ఘనంగా



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్25 (రిపబ్లిక్ న్యూస్)** శుక్రవారం రాత్రి, డెల్లీ లోని ఏపీ భవన్‌లో డా.అర్జా శ్రీకాంత్ కుమారుడి వివాహ రిసెప్షన్ ఘనంగా జరిగింది. ఈ సందర్భా నికి %Rtd IPS JD% లక్ష్మీనారాయణ, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, వారి సతీమణి సామినేని విమలభాను ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వివాహ వేడుకలో కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు రాజకీయ, సామాజిక ప్రముఖులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కృష్ణా జిల్లా అభివృద్ధి, కూటమి సమన్వయంపై చర్చ

## - మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యం లో జరిగిన సమావేశంలో పాల్గొన్న జనసేన నేత సామినేని ఉదయభాను





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్25 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్ర రాష్ట్ర భూగర్భ గనులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షతనఉమ్మడి కృష్ణా జిల్లా సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఉమ్మడి కృష్ణా జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి పార్టీల ప్రధాన నాయకులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను కూడా ఈ సమావేశంలో పాల్గొని, జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు మరియు కూటమి పార్టీల మధ్య సమన్వయం బలోపేతం చేయడంపై చర్చించారు. సమావేశంలో జిల్లా అభివృద్ధి ప్రాధాన్య అంశాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి భాగస్వామ్య పక్షాల సమన్వయ చర్యలు, భవిష్యత్తు ప్రణాళికలు వంటి విషయాలపై విస్తృతంగా చర్చించబడినట్లు సమాచారం.

# నందిగామలో నాగుల చవితి వేడుకలు వైభవంగా

## - సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో భక్తుల ఉత్సాహం ఉరకలెత్తింది!

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్25 (రిపబ్లిక్ న్యూస్)** ఎన్టీఆర్ జిల్లా నందిగామలో నాగుల చవితి పర్వదినం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించబడింది. ఫైర్ స్టేషన్ ఎదురుగా ఉన్న సుబ్రహ్మణ్య రియల్ ఎస్టేట్ కాలనీలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ అర్చకులు కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నాగ ప్రతిమలకు ఆవుపాలు, కుంకుమ, పసుపుతో అభిషేకాలు చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా, ఆలయ పరిసరాలు భక్తి గీతాలతో మార్మోగాయి. పూజారి శ్రీ కృష్ణమాచార్యులు భక్తుల గోత్రనామాలతో అభిషేకాలు జరిపి స్వామి అనుగ్రహం కోసం పూజలు చేశారు. భక్తులు కుటుంబ సమేతంగా ఆలయానికి తరలి వచ్చి సుబ్రహ్మణ్యస్వామి దర్శనం చేసుకున్నారు. నాగుల చవితి సందర్భంగా భక్తులు స్వామివారిని వేడుకొని తమ మనోకాంక్షలు నెరవేరాలని ప్రార్థించారు. అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు ఇచ్చి భక్తులకు స్వామి వారి అనుగ్రహ దీవెనలు అందించారు.



ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు భక్తులకు తెలియజేసినది ఏమనగా ది.26.11.2025న బుధవారం శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం జరుగుతుంది కావున భక్తులు తమ శక్తి కొలది స్వామివారి కి ఆర్థిక మరియు వస్తువులు ధాన్య రూపేన సహకరించగలరు. సంప్రదించవలసిన నెంబర్ 9866308251 భక్తులు వచ్చి తీర్థ ప్రసాదాలు అన్నప్రసాదము స్వీకరించి స్వామివారి అనుగ్రహం పొందగలరు అని తెలిపినారు.



# రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు







**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్25 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట పోలీస్ అమర వీరుల వారోత్సవాలను పురస్క రించుకుని జగ్గయ్యపేట పట్టణం లోని ఉక్కు కళా వేదికలో రక్తదాన శిబిరం జగ్గయ్యపేట సర్కిల్ పోలీస్ విభాగం ఆధ్వర్యంలో, రోటరీ క్లబ్ సహకారంతో నిర్వహించబడిం ది. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు. అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించిన తర్వాత రక్తదాన శిబిరం ప్రారంభమైంది. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రజలు మరియు యువకులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, విధి నిర్వహణలో అమరులైన పోలీసుల సేవలను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని, వారి అడుగుజాడలో నడిచి వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ప్రతి ఆరోగ్య వంతుడు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని ఉత్సాహపరిచారు. రక్తదానం ద్వారా ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చని, ఇది ప్రాణదానం తో సమానం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, డిసి వైస్ చైర్మన్ మన్నె నారాయణరావు, కౌన్సిలర్లు పేరం సైదేశ్వర రావు, మారేపల్లి శౌరి, బండారు రవి, సర్కిల్ ఇన్స్పెక్టర్, పోలీస్ అధికారులు, రోటరీ క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నాగుల చవితి శుభాకాంక్షలు: శాసనసభ్యులు బొండా ఉమ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్25 (రిపబ్లిక్ న్యూస్)** నాగేంద్రస్వామి అనుగ్రహంతో ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థిస్తూ, రాష్ట్ర ప్రజలందరికీ నాగుల చవితి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. శనివారం ఉదయం, సెంట్రల్ నియోజక వర్గంలోని 61వ డివిజన్, ప్రశాంతి నగర్‌లోని శ్రీశ్రీశ్రీ స్వయంభు నాగేంద్ర స్వామి వారి దేవస్థానంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావుస్వయంగా నాగేంద్ర స్వామి వారికి పాలను సమర్పించి, అత్యంత భక్తి శ్రద్ధలతో నమస్కరించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ, కార్తీక మాసంలో ఆనందోత్సాహంతో జరుపుకునే పండుగలలో నాగుల చవితి హిందూ సంప్రదాయంలో ప్రత్యేక ప్రాధాన్యతను కలిగినది అని, నాగ దేవతలను పూజించడం ద్వారా సకల శుభాలు కలుగుతాయని తెలిపారు. అయితే, ఈ పండుగ కేవలం



ఆచారంమాత్రమే కాకుండా, ప్రకృతి పట్ల గౌరవం, జీవరాశి పట్ల ప్రేమను కూడా తెలియజే స్తుందన్నారు. నాగ దేవతలను పూజించడం ద్వారా భూమిపై జీవవైవిధ్యాన్ని కాపాడాలనే సందేశం ఉంది. పండుగ రోజున భక్తులు పుట్టల వద్దకు వెళ్లి పాలు, గుడ్లు, నైవేద్యాలు సమర్పించి, కుటుంబ శ్రేయస్సు, పంటల సమృద్ధి, పాడిపంటల అభివృద్ధి కోసం కోరికలు వినిపిస్తారు. రాష్ట్ర ప్రజలందరికీ నాగుల చవితి శు



భాకాంక్షలు తెలియజేస్తూ, నాగేంద్రస్వామి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, సౌభాగ్యం, ఆనందం, శ్రేయస్సు వెల్లివిరియా లని, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని బొండా ఉమా ప్రార్థించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు: డివిజన్ అధ్యక్షులు ఆకుల సూర్యప్రకాష్, సాంబశివరావు, ఇంచార్జి దాసరి దుర్గారావు, గోపాల్, వీరస్వామి, నాగేశ్వరరావు, అన్నబత్తుల శ్రీను, దాసరి ఉదయశ్రీ,కోటేశ్వరి, సుబ్రహ్మణ్యం, %ూం=%, ఫణికుమార్, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ నియోజకవర్గంలో నిరుపేదలకు

# పి-4 పథకం ద్వారా తోపుడు బండ్ల పంపిణీ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్25 (రిపబ్లిక్ న్యూస్)** శనివారం ఉదయం 9:30 గంటలకు, సెంట్రల్ నియోజక వర్గం, 26వ డివిజన్, చుట్టు గుంట అల్లూరి సీతారామరాజు వంతెన వద్ద, స్వయం ఉపాధి కల్పనకు చెందిన పి-4 పథకం ద్వారా నిరుపేదలకు తోపుడు బండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సెంట్రల్ నియోజక వర్గ ఎమ్మెల్యే బొండా ఉమామ హేశ్వర రావు చేపట్టారు.

ఈ సందర్భంలో, బొండా ఉమ మాట్లాడుతూ, పేద ప్రజల అభివృద్ధి, వారి జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావ డమే ప్రధాన లక్ష్యం అని, ఈ లక్ష్యాన్ని సాధించడానికి అనేక కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తున్నామని తెలిపారు.

చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డులు జారీ చేసి, ?15,000 వరకు రుణాలు పొందేఅవకాశం కల్పించడం. రుణాన్నిసకాలంలో తిరిగి చెల్లిస్తే,




?30,000, ఆ తర్వాత ?50,000 వరకు రుణాలు పొందే అవకాశం, ప్రభుత్వం వడ్డీ భారంభరిస్తుంది.

చిరు వ్యాపారులకు ప్రత్యేక జోన్లు కేటాయించి, "గ్రీన్, ఆరెంజ్, రెడ్" జోన్లుగా విభజించి, వ్యాపారాలకు అనుకూలమైన వాతావరణం కల్పించడం. పేద వర్గాల అభ్యు న్నతి కోసం సొంత నిధులద్వారా గత 16 నెలల్లో 250కు పైగా తోపుడు బండ్ల పంపిణీ, ముఖ్యంగా రజకుల కోసం ఇస్త్రీ బండ్లు, కూరగాయలు అమ్ము కునే వారికి తోపుడు బండ్లు, అంగవైకల్యం ఉన్నవారికి ట్రైబ్యాటరీ సైకిల్స్, వినికిడి సమస్య ఉన్న వారికి వినికిడి యంత్రాలు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ పింఛను ?4,000, మహిళలకు సంవత్సరానికి మూడు గ్యాస్ బండ్లు, తల్లికి వందనం పథకం ద్వారా ?13,000, వికలాంగులకు పింఛను ?3,000%-?%6,000 వరకు పెంపు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ వల్లభనేని రాజేశ్వరి, సెంట్రల్ నియోజకవర్గ అబ్జర్వర్ దేవతోటి నాగరాజు, డివిజన్ అధ్యక్షులు తోట పాండు, ప్రకాశ్ ఆరాధ్యుల శ్రీకాంత్, ఇతర అధికారులు శివ ప్రసాద్, ఆళ్ల శ్రీకాంత్, విజ్జి డేవిడ్, శశి, లావణ్య, దుర్గ, హరి, ఆటో రాజు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా నిరుపేదలకు, చిన్న వ్యాపారు లకు, మరియు పేద వర్గాల ప్రజలకు ప్రత్యక్షంగా సహాయం అందించడం జరిగింది.

# నందమూరి నగర్‌లో కొత్త "వి ఫిట్నెస్ జిమ్" ప్రారంభం

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబరు25 (రిపబ్లిక్ న్యూస్)** శనివారం సెంట్రల్ నియోజక వర్గం 58వ డివిజన్, నందమూరి నగర్ %=ఒదీ% రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "వి ఫిట్నెస్ జిమ్" ను సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర రావు, బొండా రవితేజ మరియు నిర్వాహకులు బాలకృష్ణతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ, ఆధునిక జీవన శైలిలో శారీరక శ్రమ తగ్గిపోవడం వలన యువతలో అనేక ఆరోగ్య సమస్యలుఏర్పడుతున్నాయని, అందువలన శారీరక మరియు మానసిక దృఢత్వం కలిగి ఉండటం అత్యంత అవసరం అని తెలిపారు. ఆయన చెప్పినట్లు, ఫిట్‌నెస్ జిమ్‌లు యువతకు ఆరోగ్యకరమైన జీవనానికి గొప్ప వేదికగా నిలుస్తాయి. బొండా ఉమ వెల్లడించినది, ప్రతిరోజు కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించడం ద్వారా ఆరోగ్య కరమైన



జీవనాన్ని కొనసాగించ వచ్చని, శారీరక దృఢత్వం మెరుగైన మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో సహాయ పడతుందని. తద్వారా యువత తమ లక్ష్యాలను మరింత సమర్థవంతంగా సాధించగలరు. ఈ జిమ్, ముఖ్యంగా నందమూరి నగర్ యువతకు, వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచ డంలో కీలకమైన వేదిక అవుతుంది. నిర్వాహకులు అందించిన అత్యాధునిక పరికరాలను అభినందనీయంగా పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో 58వ డివిజన్ కమిటీ సభ్యులు ఇన్చార్జి పిరియా సోమేశ్వర రావు, అధ్యక్షులు కూర్మాపు దుర్గారావు, ప్రధాన కార్యదర్శి మల్లంపాటి రవికుమార్, 57వ, 58వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జి ఆల తారక రామారావు, పార్టీ సీనియర్ నాయకులు వీరయ్య చౌదరి, లోకేష్ చిట్టితల్లి, పాల రజని, %ాఖ% బాజీ, బాలకృష్ణం రాజు పాల్గొన్నారు.

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# మోంథా తుపాను కంట్రోల్ రూమ్ ఏర్పాటు - ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్25 (రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాలో మోంథా తుపాను హెచ్చరికల నేపథ్యంలో ప్రజల భద్రత దృష్ట్యా ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశారు. సంప్రదించడానికి నంబర్: 91549 70454
ఈ కంట్రోల్ రూమ్ 24ఐ7 అందుబాటులో ఉంటుంది. జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు: "మోంథా తుపాను నేపథ్యంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి. క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందా లను క్రియాశీలం చేయాలి. అవసరమైతే పునరావాస కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి."

**కలెక్టర్ సూచనలు :**
ఆర్‌డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తుపానుపై జాగ్రత్త చర్యలు చేపట్టాలి. రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, వైద్య



ఆరోగ్యం, అగ్నిమాపక, పౌర సరఫరాలు, మునిసిపల్, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పని చేయాలి.
లోతట్టు ప్రాంతాల ప్రజల తరలింపు, పునరావాస కేంద్రాల ఏర్పాటుపై ప్రాధాన్యం ఇవ్వాలి.
గర్భిణీలు, వృద్ధులు వంటి వర్గాల కోసం ముందస్తు పునరావాస సదుపాయాలు కల్పించాలి. కొండచరియల ప్రమాద ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలి. చెరువులు, గండ్లు ఉన్న ప్రాంతాలను పరిశీలించి రక్షణ చర్యలు చేపట్టాలి.
విద్యుత్ సరఫరా అంతరాయం చోటుచేసుకున్నా వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలి.
వాగులు, వంకలు, నదుల వద్ద వరద హెచ్చరిక బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటుచేయాలి.

**ప్రజలకు సూచనలు :**
అవసరం లేనిచోట ప్రయాణాలు మానుకోవాలి.
నదులు, వాగులు, చెరువుల సమీపంలోకి వెళ్లకూడదు.
ఏవైనా అత్యవసర పరిస్థితుల లో వెంటనే కంట్రోల్ రూమ్ నంబర్ 91549 70454 కు సమాచారం ఇవ్వాలి.

# ఒక్క ఇటుకను కూడా ఎవరూ కదలించలేరు

## పరిటాల సునీతమ్మ నుంచి చెబుతున్న మాట - మీ ఇంటి జోలికి ఎవరూ రాలేరు

## ప్రకాష్ రెడ్డి పన్నుతున్న కుట్రలివి - వివాదం అంతా 20 ఎకరాల్లోనే

## పులి కడుపున పులే పుడుతుంది - పాములా ప్రకాష్ రెడ్డి మారాడన్న పరిటాల శ్రీరామ్

**అనంతపురం (రూరల్), అక్టోబర్ 25,(రిపబ్లిక్ న్యూస్):**
పాపంపేటలో ఎవ్వరూ ఒక్క ఇటుక కూడా కదిలించలేరని ఇది ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ వైపు నుంచి ఇస్తున్న మాట అంటూ ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. గత కొన్ని రోజులుగా పాపంపేటలో భూ వివాదంపై వస్తున్న ఆరోపణల మీద ఆయన తీవ్రంగా స్పందించారు. కళ్యాణదుర్గం రోడ్డు లోని పాపంపేటలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. వాస్తవంగా ఇక్కడ 930 ఎకరాల్లో భూ సమస్య అంటూ ప్రజల్ని భయాందోళనకు గురి చేశారన్నారు. కానీ వాస్తవంగా ఇక్కడ సమస్య ఉన్నది కేవలం 20ఎకరాల్లో మాత్రమేనన్నారు. అది కూడా కోర్టులో ఉందన్నారు. రాజకీయ నిరుద్యోగిగా మారిన ప్రకాష్ రెడ్డి, అతని లాంటి మరికొందరు వైసీపీ నాయకులు ఈ వివాదాన్ని సృష్టించారన్నారు. మొదట ఇది 930ఎకరాల కబ్జా అన్నారని.. 10వేలు ఇళ్లు కూలుస్తున్నారని.. 10వేల కోట్లు స్కాం అంటూ ప్రచారం చేశారన్నారు. ఆ తర్వాత 300ఎకరాలన్నారు.. మొన్న 160ఎకరాలంటూ ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు కేవలం 20ఎకరాల కోసమే ఇదంతా జరుగుతోందని అసలు వ్యక్తులు చెప్పారన్నారు. తన అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు ప్రకాష్ రెడ్డి ఇక్కడ భయాందోళనలు సృష్టించారన్నారు. పాపంపేటలో ఒక్క ఇంటి మీద చేయి పడినా.. అది మా ఇంటి మీద పడినట్టేనని.. వదంతులు ఎవరూ నమ్మవద్దని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. మీ ఇంటి జోలికి ఎవరూ రాలేరని.. మీ మీద చెయి పడాలంటే.. అది మమ్మల్ని దాటి పోవాలన్నారు.

**అసలు కారకుడు ప్రకాష్ రెడ్డే**
గతంలో విద్యారణ్యనగర్ లో జరిగిన వివాదం గురించి శ్రీరామ్ క్లారిటీ ఇచ్చారు. విద్యారణ్య నగర్ లో భూ సమస్య వచ్చిందని.. బాధితులంతా తన వద్దకు వస్తే.. 2కోట్లకు 4.20ఎకరాలు వచ్చేలా చూశామన్నారు. ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక కొత్త వివాదాన్ని సృష్టించారన్నారు. ఇక్కడ బాధితులు ఆయన వద్దకు వెళ్తే.. భూమి నాకు రిజిస్టర్ చేయండి.. నేను చూసుకుంటా అని ప్రకాష్ రెడ్డి చెప్పిన మాట వాస్తవం కాదా అని నిలదీశారు. వారు బయట భూమి



సెటిల్ చేసుకుంటామంటే.. కోర్టుకు వెళ్లమని ప్రోత్సహించారన్నారు. అక్కడ చివరకు ఇళ్లు కూల్చే వరకు వివాదాన్ని తీసుకెళ్లారన్నారు. ఇళ్ల కూల్చివేతను అడ్డుకునేందుకు తాము అన్ని రకాలుగా ప్రయత్నాలు చేశామన్నారు. అప్పుడు కలెక్టర్, ఆర్డీఓతో పాటు అందరి అధికారులతో మాట్లాడమన్నారు. కానీ కోర్టు ఆదేశాలు ఉండటంతో కొన్ని ఇళ్లు కూల్చేవేశారన్నారు. ప్రకాష్ రెడ్డి ఈ విషయంలో అందర్నీ తప్పుదోవ పట్టించారన్నారు. వివాదాన్ని సృష్టించేది ప్రకాష్ రెడ్డే..

**పులి కడుపున పులే పుడుతుంది ప్రకాష్ రెడ్డి**
సిద్ధార్థ స్థానికంగా ఉండరని.. ఎప్పుడైనా వచ్చినప్పుడు స్థానికులతో మాట్లాడి వెళ్తుంటారన్నారు. సిద్ధార్థపై నిందలు వేస్తే మాట్లాడరని ప్రకాష్ రెడ్డి ఇలాంటి ఆరోపణలు చేశారన్నారు. అసలు మొదటి నుంచి జిల్లాలో ప్రజల పక్షాన నిలబడేది, నిలబడుతున్నది పరిటాల కుటుంబమేనన్నారు. అప్పుడు.. ఇప్పుడు మేము ప్రజల పక్షాన ఉంటామని.. ప్రజలకు వ్యతిరేకంగా వస్తే... తన వాడైనా.. పరాయి వాడైనా తేడాలు ఉండవన్నారు. ప్రకాష్ రెడ్డి నన్ను పులి అంటున్నారని... ఎస్ పులి కడుపున పులే పుడుతుందన్నారు. కానీ నువ్వు పాములా మారి.. తన గుడ్లు తానే తిన్నట్టుగా... మీ నాయకుల సొమ్ము తిని, ఆస్తులు లాక్కున్నావ్ అన్నారు. ధర్మవరంలో నేను 50కోట్లు వసూళ్లు చేశానని అబద్ధాలు ప్రచారం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకాష్ రెడ్డి చివరకు తల్లి, పిల్లలకు, భార్యకు కూడా అబద్ధాలు చెబుతాడన్నారు. ధర్మవరంలో వసూళ్లు చేసే వారందర్నీ ఇళ్లకు పంపించామన్నారు. పాపంపేటలో కొందరు వైసీపీ నాయకులు జాగ్రత్తగా ఉండాలని.. మిమ్మల్ని కూడా ప్రకాష్ రెడ్డి ముంచేస్తాడన్నారు.

**జగన్ కి ఎంత వాటాలు ఇచ్చావ్**
అమ్మడైరీలో వచ్చిన డబ్బులు, ఆలమూరులో భూ కబ్జా డబ్బులు జగన్ కు ఎంత షేర్ పంపావని నిలదీశారు. పాపంపేటకు వచ్చే తాగునీటి పైప్ లైన్ ఐదేళ్ల పాటు ఎందుకు ఆపావని.. ఇందులో గుడ్ విల్ నువ్వు ఎంత తీసుకున్నావో.. జగన్ కు ఎంత పంపావో చెప్పాలన్నారు. ముత్యాలమ్మ ఆలయంలో అక్రమాల గురించి మాట్లాడారని.. దీని మీద విచారణ చేయాలని తామే కోరుతామని శ్రీరామ్ అన్నారు. టీడీపీ, వైసీపీ హయాంలో ఎంత ఆదాయం వచ్చిందనేది బయటకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నాకు మీ ప్రభుత్వం గన్ మెన్లు ఇచ్చారని గొప్పగా చెప్పుకుంటున్నావని.. అసలు ఆ రోజు నాకు గన్ మెన్లను ఇచ్చింది... నా సేఫ్టీ కోసం కాదని.. నీ సేఫ్టీ కోసం అన్నారు. నిన్ను కాపాడుకునేందుకు నాకు గన్ మెన్ లు ఇచ్చారన్నారు. నిన్ను నువ్వు హీరోగా ఊహించుకుంటున్నావని.. బ్రహ్మానందం మంచి నటుడని.. ఆయనకు బాహుబలి బీజీఎంలు వేస్తే.. ప్రభాస్ కాలేడు కదా అంటూ ఎద్దేవా చేశారు. జర్నలిజం అనే ఇంకులోకి రాజకీయాలు చేరితే కలుషితం అవుతుందని కొందరికి శ్రీరామ్ చురకలంటించారు. అనంతపురం జిల్లాలో చాలా మంది జర్నలిస్టులు నిజాయతీగా నిబద్ధతగా పని చేస్తున్నారన్నారు. అయితే పాపంపేట సమస్యను పెద్దది చేయడానికి కొందరు జర్నలిస్టులు ప్రకాష్ రెడ్డితో మాట్లాడారన్నారు. ఆఫీసుల్లో పంచాయతీలు పెట్టి.. మా పేర్లు చెప్పాలని ప్రోత్సహించారన్నారు. నిజమో, అబద్ధమో తెలియకుండా మాపై బురద వేయాలని చూస్తున్నారన్నారు. మేము వేసుకున్న తెల్ల చొక్కాల వెనుక ఎన్నో కష్టాలు, ఆటుపోట్లు ఉన్నాయన్నారు. ఊరకనే మరక వేసి మాపై నిందలు వేయాలని చూడవద్దన్నారు. పరిటాల శ్రీరామ్ అనే వ్యక్తి చివరకు క్యాన్సర్ కు మందు కనిపెట్టినా.. మురుకి నీరు తెచ్చారని ప్రచారం చేస్తారన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి గృహాలు అందిస్తాం : కమిషనర్ విశ్వనాథ్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 25)**
టిడ్కోలో మరో 976 మందికి గృహాల కేటాయింపుకు చర్యలు వేగవంతం ప్రభుత్వ లక్ష్య సాధనకు సమగ్ర ప్రణాళిక %-% మంత్రుల ఆదేశాల మేరకు పనులుకర్నూలు, నగరంలో అర్హత కలిగిన టిడ్కో లబ్ధిదారులకు నవంబర్ నెలలో 976 గృహాలను కేటాయించేందుకు వేగవంతమైన చర్యలు చేపడుతున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. శనివారం ఆయన జగన్నాథగట్టు ప్రాంతంలోని టిడ్కో గృహాల మరమ్మత్తులు, మౌలిక వసతుల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, పి. నారాయణ ఆదేశాల మేరకు ప్రభుత్వ లక్ష్య సాధన దిశగా అన్ని చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ఇటీవల జరిగిన టిడ్కో సమీక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను నవంబర్ నాటికి పూర్తిగా అమలు చేస్తామని వెల్లడించారు. కొత్తగా 976 మంది లబ్ధిదారులకు గృహాల కేటాయింపుకు సంబంధించిన మరమ్మత్తులు, మౌలిక వసతుల పనులు



వేగంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటివరకు 419 మందికి రుణాలు మంజూరయ్యాయని, మిగిలిన లబ్ధిదారుల రుణాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని టిడ్కో అధికారి పెంచలయ్య, సిఎంఎం భాస్కర్ రెడ్డిలకు ఆదేశాలు జారీ చేశారు. మిగిలిన లబ్ధిదారుల కోసం త్వరలో బ్యాంకర్లతో రుణ మేళ ఏర్పాటు చేయనున్నట్లు



కమిషనర్ తెలిపారు. పూర్తయిన గృహాలను స్వాధీనం చేసుకోవాలని ఇంజనీర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇన్‌ఛార్జ్ ఎస్.ఇ. శేషసాయి, ఎం.ఇ. మనోహర్ రెడ్డి, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాదం పై పోలీసుల దర్యాప్తు.

**కర్నూలు క్రైమ్ అక్టోబర్ 25, (రిపబ్లిక్ న్యూస్)**
శుక్రవారం జరిగిన బస్సు ప్రమాద ఘటన దర్యాప్తులో భాగంగా బైక్ నడుపుతూ చనిపోయినటువంటి శివశంకర్ తో పాటు ఉన్న వెనుకాల కూర్చున్న వ్యక్తి ఎర్రి స్వామిఏ నాని గా గుర్తించాము. అతన్ని మేము పలు కోణాల్లో విచారించాము. ఎర్రిస్వామి మరియు బైక్ నడుపుతున్న శివశంకర్ ఇద్దరు కలిసి లక్ష్మీపురం గ్రామం నుండి అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు 2 గంటల కు బయలు దేరారు. ఎర్రిస్వామి ని వదలడానికి తుగ్గలికి బయలు దేరాడు. ఎర్రిస్వామిని వదలడానికి వెళ్ళిన పల్సర్ బైక్ మార్గం మధ్యంలో కియా షోరూం దగ్గర గల హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద సుమారు అర్ధరాత్రి దాటిన తర్వాత 2.24 గంటలకు రూ. 300 పెట్రోల్ పట్టించుకుని బయలు దేరాడు. బయలు దేరిన కొద్ది సేపటికి చిన్నటేకూరు సమీపంలో శివశంకర్ బైక్ నడుపుతూ స్కిడ్ అయి



రోడ్డు కు కుడి ప్రక్కన ఉన్న డివైడర్ ను ఢీ కొట్టాడు. బైక్ నడుపుతున్న శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుకాల ఉన్న ఎర్రిస్వామి ఏ నాని చిన్న గాయాలతో బయట పడ్డాడు. ప్రమాద ఘటన స్థలం దగ్గర రోడ్డు మధ్యలో నుండి శివశంకర్ ను ఎర్రిస్వామి బయటికి లాగి శ్వాస చూడగా చనిపోయాడని అతను నిర్ధార్ధించుకునే లోపే రోడ్డు పై పడి ఉన్న బైక్ ను తీద్దామనుకునే సమయంలో అంతలోనే బైక్ ను బస్సు వచ్చి ఢీ కొట్టి కొద్ది దూరం ఈడ్చుకెళ్ళింది. బస్సు క్రింద మంటలు రావడంతో అక్కడి నుండి ఎర్రిస్వామి ఏ నాని బయపడి తన స్వంత ఊరైనా తుగ్గలి కి బయలు దేరి వెళ్ళిపోయాడు. ఈ ప్రమాద విషయం పై ఉలిందకొండ పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు . తదుపరి విచారణ దర్యాప్తును కొనసాగిస్తున్నామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ వెల్లడించారు.

# లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలి

## మొంత తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించిన విజయవాడ కమిషనర్ ధ్యానచంద్ర

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్25 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం మొంత తుఫాన్ నేపథ్యంలో అధికారులు, రెవిన్యూ శాఖ, విఎంసి శాఖాధిపతులు, సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తుఫాన్ ప్రభావం వల్ల లోతట్టుప్రాంతాలు, కొండప్రాంతాలు, నది తీర ప్రాంతాలు ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని, అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవిన్యూ శాఖతో సమన్వయం



చేసుకుంటూ తుఫాన్ సమయం లో ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. వెలగలేరు, ప్రకాశం బ్యారేజ్ వద్ద సిబ్బందిని విధుల్లో ఉంచి, ప్రతి గంటకు బుడమేరు మరియు కృష్ణా నది నీటి మట్టం నివేదికలు సమర్పిం చాలని సూచించారు. విజయవాడ నగరపాలక సంస్థలో 24ఐ7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. పునరావాస కేంద్రాలు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉంచాలని, అవసరమైతే ప్రజలను అక్కడకు తరలించాలన్నారు. అలాగే అసురక్షితమైన హోర్డింగులు, ఫ్లెక్సీలు వెంటనే తొలగించాలని, ప్రమాదకర వృక్షాలను ఉద్యానవన శాఖ సిబ్బంది పరిశీలించి నివేదిక సమర్పించాలని సూచించారు. ప్రతి సచివాలయ ఎమినిటీ, శానిటరీ, ప్లానింగ్ సెక్రటరీలు సంయుక్త పరిశీలన చేసి ప్రమాద కర ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. తుఫాన్ సమయంలో తక్షణ చర్యలు తీసుకునేలా రాపిడ్ రెస్పాన్స్ టీం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓ కె. చైతన్య, ఈస్ట్, వెస్ట్, నార్త్ ఎం.ఆర్.ఓలు, విజయవాడ నగరపాలక సంస్థ శాఖాధిపతు లు, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# డా.ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఉద్యోగ నియామకాల స్కిల్ టెస్టులకు హాల్ టికెట్లు విడుదల

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, అక్టోబర్ 25 (రిపబ్లిక్ న్యూస్)**
డా.ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం మే 15వ తేదీన విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్, కంప్యూటర్ ఆపరేటర్, మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగ నియామకా లకు సంబంధించి దరఖాస్తు చేసిన అభ్యర్థులు తమ హాల్ టికెట్లను విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్ https://drntr.uhsap.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. వి.రాధికా రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29, 30 తేదీలలో నిర్వహించబడనున్న స్కిల్ టెస్టులకు అభ్యర్థులు తమ హాల్ టికెట్లతో పాటు పరీక్షా కేంద్రాలకు సమయానికి హాజరు కావాలని ఆమె సూచించారు. పరీక్షలకు సంబంధించిన అన్ని సూచనలు మరియు వివరాలు హాల్ టికెట్‌లో పొందుపరచ బడ్డాయని రిజిస్ట్రార్ తెలిపారు.

# ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధుల సమావేశం





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్25 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు మరియు ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని), కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, ప్రజాసమస్యలు మరియు సమన్వయ కార్యక్రమాలపై చర్చ జరిగింది.

# జాతీయ సమైక్యతకు స్ఫూర్తి సర్దార్ వల్లభాయ్ పటేల్

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్25 (రిపబ్లిక్ న్యూస్)**
జాతీయ సమైక్యతదినోత్సవాన్ని పురస్కరించుకొని "సర్ధార్ ఏ150" లో భాగంగా దేశవ్యాప్తం గా అతిపెద్ద ప్రచారయాత్ర డిజిటల్ దశను ప్రారంభించడం గర్వంగా ఉందని కేంద్ర క్రీడలు, యువజన సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, మై భారత్ జిల్లా యువజన అధికారి సుంకర రాము




తెలిపారు. నగరంలోని లక్ష్మీపతి నగర్, ఆటోనగర్‌లో ఉన్న మై భారత్ కార్యాలయంలో శనివారం జరిగిన పాత్రికేయుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ "సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా దేశ చరిత్రలో ఇంతకు ముందెన్నడూ లేనివిధంగా అక్టోబర్ 31 నుంచి నవంబర్ 25 వరకువిస్తృతమైన ప్రచారయాత్ర నిర్వహించబడు తుంది. యువతలో ఐక్యత, దేశభక్తి భావాన్ని పెంపొందించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, జిల్లాల్లో 'సర్ధార్ ఏ150 యూనిటీ మార్చ్'ను నిర్వహించనున్నాం," అని పేర్కొన్నారు. అలాగే, ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం రెండు పాదయాత్రలు త్వరలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి.చిన్ని మాట్లాడుతూ ఎ ఈ ప్రచార కార్యక్రమాల్లో భాగంగా యోగా, ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, మత్తు రహిత భారత ప్రతిజ్ఞలు నిర్వహించ బడతాయని అన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రదర్శనలు, స్వచ్ఛత డ్రైవ్‌లు కూడా జరగనున్నా యని తెలిపారు. ఈ కార్యక్రమా ల్లో మై భారత్ వాలంటీర్లు, ఎన్ఎస్-ఎస్ క్యాడెట్స్, యువత చురుకుగా పాల్గొంటారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా జనరల్ సెక్రటరీ కె. గణేష్, బిజెపి సీనియర్ లీడర్ పైలా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణ యజమాను లపై రూ.1,03,000 జరిమానా -35.60 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ప్రభుత్వ ఖాతాలోకి

**ఎన్‌టీఆర్ జిల్లా విజయవాడ, అక్టోబర్ 25, (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా శనివారం పౌర సరఫరాల శాఖకు సంబంధించిన 6 కేసులపై విచారణ నిర్వహించారు. విచారణలో, ఎరువుల నిల్వల్లో అవకతవక లకు పాల్పడిన డీలర్లను గుర్తించగా, వారిపై మొత్తం రూ. 1,03,000 జరిమానా విధించారు. అలాగే, 35.60 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంను ప్రభుత్వ ఖాతాలో జమ చేయాలని ఆదేశించారు.
ఈ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేసిన వాహన యజమానికి రూ.25,000 జరిమానా విధించబడింది. జాయింట్ కలెక్టర్ ఈ చర్యల ద్వారా చట్టానికి లోబడి సరఫరా లను క్రమంలో ఉంచడం, ప్రజలకు సరైన సేవలు అందించ డం ముఖ్య లక్ష్యమని చెప్పారు.

# నందిగామ జైలు సందర్శన మరియు ఖైదీల పరిస్థితులను తనిఖీ

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ**
**అక్టోబర్25 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.వందన చెప్పారు, "చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండటం చాలా ముఖ్యం." నందిగామ జిల్లాలోని 16వ అదనపు న్యాయమూర్తి ఆదేశాల మేరకు, మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జడ్జి నందిగామ సబ్ జైల్ ను సందర్శించారు.




సందర్శన సందర్భంగా, జడ్జి జైలు పరిసర ప్రాంతాలను తనిఖీ చేసి, ఖైదీలకు అందు తున్న సౌకర్యాలు, వారి వివరాలు, మరియు ఇతర పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ న్యాయవాది షేక్ ఆజాద్ మరియు జైలు సూపర్‌డెంటెంట్ సిహెచ్ సీతారామారావు కూడా పాల్గొన్నారు.

## వైసిపీ నాయకుడు ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 25,(రిపబ్లిక్ న్యూస్)**
నందవరం మండలంలోని నాగలదిన్నె గ్రామంలో వైసీపీ నాయకుడు"నాగప్ప"గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది,డిశ్చార్జ్ అయిన విషయం తెలుసుకున్న "వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మాజీ ఎమ్మెల్యే కె చెన్నకేశవ రెడ్డి" పరామర్శించి వారికి ఆర్థికసహాయం అందించి ధైర్యంగా ఉండమని చెప్పారు మరియు వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారూ.అనంతరం స్థానిక వైయస్ఆర్సీపీ నాయకులు రాజేష్ గృహంలో నాగలదిన్నే, గురుజాల, చిన్న కొత్తిలి, పెద్ద కొత్తిలి, రాయిచోటి, మిట్టసోమాపురం, గంగవరం, జోహారాపురం, గ్రామాలనుండి వచ్చినటువంటి నాయకులతో పార్టీ లో చేయవలసిన కార్యక్రమాల గురించి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పడం జరిగింది అలాగే గ్రామాలలోని నాయకులు అందరు కలిసికట్టుగా పని చేయాలి అని సూచించడం జరిగింది.అలాగే పార్టీ లో ఎవరికీ ఏ అవసరం వచ్చిన అండగా ఉంటామని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర రైతు విభాగ అధికార ప్రతినిధి,నందవరం మండల నాయకులు గడ్డం నారాయణ రెడ్డి,నాగలదిన్నె శరత్, రాజేష్ ,ప్రభాకర్, అత్తాఉల్లా, ఈరన్న శెట్టి, ఈశ్వరరెడ్డి రాఘవరెడ్డి ,వైసీపీ నాయకులు పల్లె శంకర్ రెడ్డి,రాఘవ రెడ్డి,శివన్న,గురజాల నరసింహ రెడ్డి,జాను,పెద్దకొత్తిలి నరసింహులు,రాముడు,రంగన్న,బీరప్ప,చిన్నకోత్తిలి సోమన్న,మాల్యా, మిట్టసోమపురం లింగన్న ,నరసింహులు,యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల దుకాణాల తొలగింపు, వ్యాపారుల ఆవేదన



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 25,(రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరు పట్టణంలో మునిసిపల్ స్థలాల్లో ఏర్పాటు చేసిన కూరగాయల దుకాణాలను అధికారులు శనివారం తెల్లవారుజామున తొలగించారు. ఈ ఘటనపై చిన్న వ్యాపారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ దురుద్దేశంతో తమను లక్ష్యంగా చేసుకుని ఈ చర్యలు చేపట్టారని బాధితులు ఆరోపించారు.

## ప్రమాద బాధితులకు ప్రభుత్వం, పార్టీ తరపున ఆర్థిక సాయం





**కుప్పం, రిపబ్లిక్ న్యూస్అక్టోబర్ 25 :** కుప్పం ఆర్టీసీ బస్టాండ్ వద్ద కాలువ పూడిక తీయు పనులు జరుగుతుండగా గోడ కూలిన ఘటనలో గాయపడిన వారికి, మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం, పార్టీ తరఫున ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గాయపడిన ముగ్గురు కార్మికులకు ఒక్కొక్కరికి యాభై వేల రూపాయల చొప్పున మొత్తం ఒక లక్ష యాభై వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం తరఫున గౌరవ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఐదు లక్షలు, పార్టీ తరఫున మూడు లక్షలు, మొత్తం ఎనిమిది లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షుడు పి.ఎస్. మునిరత్నం, పట్టణ అభివృద్ధి చైర్మన్ కడ వారి సూచనల మేరకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. మునిసిపల్ చైర్మన్ సెల్వరాజు, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, అర్బన్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, మునిసిపల్ కౌన్సిలర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లెదర్ సొసైటీని పరిశీలించిన జిల్లా పరిశ్రమల అధికారులు

**ఎమ్మిగనూరు, అక్టోబర్, 25,(రియబ్లిక్ న్యూస్):**
లెదర్ సహకార సంఘం( లెదర్ సొసైటీ ) ఇది చర్మ పరిశ్రమకు సంబంధించి ఉత్పత్తులు ఎగుమతులు మరియు సభ్యుల సంక్షేమం కోసం ఏర్పడినటువంటి సంస్థ. ఈ లెదర్ సొసైటీలో అక్రమాలు ఔకతవకలు దోపిడి చీకటి వ్యాపారం జరుపుతూ షేర్ హోల్డర్స్ ను మోసం చేస్తున్నారని, మల్లెల గ్రూప్స్ అధినేత డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు, జై భీమ్ ఎమ్మార్పీఎస్, న్యూ లైఫ్ స్వచ్ఛంద సంస్థ మరియు షేర్ హోల్డర్స్ ఆధ్వర్యంలో 14-10-2025 తేదీన,స్థానిక గౌరవ శాసనసభ్యులు డాక్టర్ బి.వి.జయ నాగేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.అయితే ఈ సమస్య పైన ఈనెల అనగా 18-10-2025, తేదీన గౌరవ శాసనసభ్యులు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి లెదర్ సొసైటీని ఆకస్మిక తనిఖీ చేసి ఈ లెదర్ సొసైటీ అన్యక్రాంతానికి గురవుతుందని, ఇందులో చీకటి వ్యాపారం జరుగుతుందని, షేర్ హోల్డర్స్ ని మోసం చేస్తున్నారని, ఈ సొసైటీలో షేర్ హోల్డర్స్ ఎవరైతే ఉన్నారో వారికి కచ్చితంగా న్యాయం చేస్తానని, అక్కడి నుంచే ఈ పరిశ్రమకు సంబంధించిన జనరల్ మేనేజర్ గారికి లెదర్ సొసైటీ విచారణకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.అందులో భాగంగానే ఈరోజు డి ఐ సి జనరల్ మేనేజర్ అశోక్ కుమార్ గారు, జిల్లా పరిశ్రమల అధికారి డానియల్ లెదర్ సొసైటీని పరిశీలించి, ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ, ఈ లెదర్ సొసైటీలో రా మెటీరియల్, మిషన్స్ స్టాకు ఉంది. నా విచారణకు సంబంధించిన నివేదికను శాసనసభ్యులుకు, మా పై అధికారులకు అందించి న్యాయం జరిగేలా చూస్తామని చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా మల్లెల గ్రూప్ అధినేత డాక్టర్ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజుగారు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల , న్యూ లైఫ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సామేలు ,మాట్లాడుతూ లెదర్ సొసైటీ షేర్ హోల్డర్స్ బాధలను అర్థం చేసుకొని షేర్ హోల్డర్స్ కు న్యాయం చేయడం కోసం వెంటనే అధికారులకు విచారణకు ఆదేశాలు జారీ చేసినటువంటి గౌరవ శాసనసభ్యులు డాక్టర్ బి.వి జై నాగేశ్వర్ రెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ, జనరల్ మేనేజర్ అశోక్ కుమార్ గారి విచారణలో భాగంగా ఈరోజు కూడా ఈ సొసైటీలో తమిళనాడు వర్కర్స్ ద్వారా వర్క్ జరుగుతా ఉంది రా మెటీరియల్ ప్రత్యక్షమైంది. అందుకు సాక్షిగా ఈ సొసైటీని గత నాలుగైదు సంవత్సరాల నుండి లీజుకు తీసుకొని ఇందులో వర్క్ జరిపిస్తున్నటువంటి యజమాని చెప్పిన మాటలు అందుకు నిదర్శనం కావున ఇకనైనా ఈ సొసైటీ చైర్మన్ యొక్క తప్పుడు నివేదికలను అధికారులు నమ్మకుండా మా షేర్ హోల్డర్స్ న్యాయం చేయాలని అందుకు సహకరిస్తున్నటువంటి గౌరవ శాసనసభ్యులు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి కి మరోసారి తెలియజేస్తూ ఇందులో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని మాట్లాడడం జరిగింది.





ఈ కార్యక్రమంలో రోజా ఆర్ట్స్ ఉసేని, రంగన్న, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి సురేష్ సుమాల, మరియు షేర్ హోల్డర్స్ పాల్గొనడం జరిగింది.

## కుప్పంలో పట్టు రైతుల సమస్యలపై అధికారులతో సమీక్ష సమావేశం



**కుప్పం, రిపబ్లిక్ న్యూస్అక్టోబర్ 25 :**
కుప్పం వాణి మహల్ కళ్యాణ మండపంలో శనివారం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పట్టు రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి సెరికల్చర్ శాఖ అధికారులు, ఉపాధి హామీ శాఖ అధికారులు, వ్యవసాయ విభాగం అధికారులు హాజరై పట్టు సాగుకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు.సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షుడు మునిరత్నం, పట్టణ అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టు సాగు చేసే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సమగ్రంగా తెలుసుకొని వాటిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం కుప్పం నియోజకవర్గంలో ఉన్న 6690 ఎకరాల పట్టు సాగును 15000 ఎకరాలకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రైతులు పట్టు సాగులో ఆధునిక పద్ధతులను అవలంబించి ఉత్పాదకత పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సెరికల్చర్ రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. సమావేశం లో రైతులు తమ సమస్యలను నేరుగా అధికారుల ముందుంచి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## కోటి సంతకాలతో కూటమి ప్రభుత్వ కళ్ళు తెరిపిద్దాం

### -మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం కార్పొరేషన్, అక్టోబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో పీపీపీ విధానానికి వ్యతిరేకంగా వైసీపీ ఆధ్వర్యంలో చేపడుతున్న కోటి సంతకాల కార్యక్రమంతో కూటమి ప్రభుత్వ కళ్ళు తెరిపిద్దామని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. పీపీపీ విధానానికి వ్యతిరేకంగా నగరంలోని 43వ డివిజన్ పరిధిలో వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం పాల్గొన్నారు.ఈసందర్భంగా ప్రజల వద్దకు వెళ్లి పీపీపీ విధానం వల్ల కలిగే నష్టాన్ని వివరించి వాటికి వ్యతిరేకంగా సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిర్మాణం చేపట్టి వైద్య విద్యను అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా ఆధునిక వైద్యాన్ని పేదలకు అందించాలని సంకల్పంతో చేపట్టారన్నారు.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెడికల్ కాలేజీ లను పిపిపి విధానం తీసుకువచ్చారన్నారు.పీపీపీ విధానంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రవేట్ పరం చేయడం వల్ల సీఎం చంద్రబాబు నాయుడు తన వారికి మేలు చేకూర్చి ప్రజలకు నష్టం చేస్తున్నారని విమర్శించారు. పీపీపీ విధానం రద్దు చేసే వరకు వైసీపీ పోరాడుతుందన్నారు .కార్యక్రమంలో కార్పొరేటర్ ఇషాక్,వైసీపీ మున్సిపల్ విభాగం సిటీ వైస్ ప్రెసిడెంట్ కిషోర్ బాబు,యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ధనుబాబు, మైనార్టీ నాయకులు మసూద్, షేక్షావలి, 43వ డివిజన్ యూత్ ప్రెసిడెంట్ వడ్డే గణేష్, నాయకులు వడ్డే నంది, వడ్డే యశ్వంత్ ,తలారి నరేంద్ర జహీర్ ,యూసుఫ్, దాసరి కార్తీక్, ముద్దు కృష్ణ, దాల్లప్ప, పార్థు ,దుర్గా, ప్రణీత్ ,నాని, ప్రేమ్ కార్తిక్, తయుబ్, ముని, జగ్గులు, చిరు, అక్మల్ తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ వద్ద ఆర్టీసీ బస్సులో పొగలు.. డ్రైవర్ అప్రమత్తతతో పెద్ద ప్రమాదం తప్పింది



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్25 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ నుంచి కోదాడ వెళ్తున్న ఆర్టీసీ బస్సు నందిగామ హైవే సమీపంలో శనివారం సాయంత్రం ఆగిపోయింది. బస్సు ఇంజిన్‌లో ఒక్కసారిగా పొగలు రావడంతో ప్రయాణికు ల్లో భయాందోళన నెలకొంది. ఈ విషయం గమనించిన డ్రైవర్ సమయస్ఫూర్తితో బస్సును రహదారి పక్కన నిలిపి, అందులో ఉన్న 15 మంది ప్రయాణికులను సురక్షితంగా కిందకు దించారు. అనంతరం ఆ ప్రయాణికులను మరో బస్సులో కోదాడకు తరలించారు. ఇంజిన్‌లో ఆయిల్ లీక్ అవ్వడం వల్ల పొగలు వ్యాపించాయని డ్రైవర్ తెలిపారు. ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. డ్రైవర్ చాకచక్యం తో పెద్ద ప్రమాదం తప్పింది.

## నందిగామలో పుట్ట స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్25 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మండలం, కంచల గ్రామంలో అనంత సుబ్బారాయేశ్వర స్వామి (పుట్ట స్వామి) వారి పూజా కార్యక్రమం లో నందిగామ మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి స్థానిక మహిళలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కమిటీ వారు ఏర్పాటు చేసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహొత్స వంలో ఆమె పాల్గొనిస్వామివారి ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రాము, అనుమోలు కిషోర్, కొండ, కూటమి నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పరిటాల శ్రీరామ్ రాజకీయ అజ్ఞాని

- బాధితులు రాలేదు, బాధ్యులు రాలేదంటున్నాడు
- మరి మీరెందుకు ఉన్నారు.. సంక నాకడానికా
- నేను ఎమ్మెల్యే పరిటాల సునితను ఉద్దేశించి మాట్లాడా
- నిన్నెవరూ పులి అనలా...పిల్లి అనలా పులిరాజా
- సర్వేయర్ దొంగ పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చింది వాస్తవం
- పన్నాగం పారలేదని పరిటాల శ్రీరామ్ ఈరోజు వచ్చాడు
- రాచూరి, గొల్లపల్లి కుటుంబ సభ్యులకు హెచ్చరిక
- రోడ్లమీద తరిమి తరిమి కొడతాం
- సుభాష్‌రెడ్డి, శ్రీరాములు, వెంకటచౌదరికి ఓపెన్ వార్నింగ్
- జనమేమైనా తిక్కోళ్లు అనుకుంటున్నారా తస్మాత్ జాగ్రత్త
- మాజి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్



**అనంతపురం క్లాక్ టవర్, అక్టోబర్ 25,(రిపబ్లిక్ న్యూస్):**
పరిటాల శ్రీరామ్ రాజకీయ అజ్ఞాని. మా వద్దకు ప్రజలు రావడం లేదని చెబుతున్నాడు. అంటే పరిటాల సునితను ఎవరూ నమ్మడం లేదనేది ఆయనే సెలవిచ్చుకుంటున్నాడని రాప్తాడు మాజి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం జిల్లా వైఎస్సార్‌సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగర శివారులోని పాపంపేటలోని 932 ఎకరాల భూకబ్జా గురించి రాష్ట్రమంతా నివ్వెరపోతూ చర్చించు కుంటోందన్నారు. ఇక్కడ కొన్ని వేల ఇళ్లు ఏర్పడ్డాయి. కాలనీలు కాలనీలుగా వెలిశాయి. ఎకరం రూ. 10%-%20 కోట్లు చేసే ప్రాంతమది. పరిటాల సమీప బంధువులు 296 ఎకరాలను జీపీఏ, 20 ఎకరాలు రిజిస్టర్ జీపీఏ చేయించుకున్నారు. 296 ఎకరాల్లో 176 ఎకరాలకు మండల సర్వేయర్ పొజిషన్ సర్టిఫికెట్లు కూడా ఇచ్చారన్నారు. పాపంపేట పొలం 106 సర్వే నంబరులో 14 మంది ఇళ్లను మీరే కూల్చేశారని ప్రజలు నమ్ముతున్నారు. ఆరోజు కూడా పరిటాల శ్రీరామ్ ఇదే డైలాగ్ కొట్టాడు. మీ ఇంటి మీద చేయిపడితే మా ఇంటిమీద పడినట్లే నేను భావిస్తానని ఆ 14 మందికి భరోసా ఇచ్చాడు. ఆర్డీఓ, డీఎస్పీ, తహశీల్దార్ దగ్గరుండి కూల్చివేయించారు. రక్తం రుచి మరిగిన పులికి జాలి, దయ, కరుణ ఏమీ ఉండదని పరిటాల సునీతను ఉద్దేశించి మాట్లాడా. పరిటాల సునితకు డబ్బులు మాత్రమే కావాలని మాట్లాడా.

### 14 ఇళ్లను నేలమట్టం చేశారు ఇప్పుడదే గతిపడుతుందేమో

నిన్నెవరూ పులి అనలా...పిల్లి అనలా పులిరాజా?. నువ్వ గోతికాడాలేవు, బొద్దికాడా లేవు. ఎక్కడో ధర్మవరంలో ఉన్నావు. మీ కుటుంబం అంతా వచ్చి మీకు ఓట్లు వేసిన ఈ ప్రాంత ప్రజల కాళ్లు పట్టుకుని క్షమాపణలు చెప్పండి. నేలమట్టమైన 14 ఇళ్ల యజమానుల కాళ్లు పట్టుకోండి. ఆ తర్వాత ఈ ప్రాంతంలోకి అడుగు పెట్టండి.మీరంటే ఈ ప్రాంత ప్రజలకు భయం ఉంది. 14 ఇళ్లను నేలమట్టం చేశారు...ఇప్పుడు మా ఇళ్లకూ అదే గతి పడుతుందేమోనని భయపడుతున్నారు. అంతకముందు విద్యారణ్యనగర్‌లో 6 కోట్ల దాకా వసూళ్లు చేశారు. ఇప్పుడు అలాగే వసూళ్లు చేస్తారేమోననే భయం ఆ ప్రాంత ప్రజల్లో ఉందన్నారు. నువ్వు కాదు శ్రీరామ్...మీ అమ్మను సమాధానం చెప్పమను. నువ్వొచ్చి ఇక్కడ పీకేదేమీలేదు. రాచూరి వారసులు 176 ఎకరాల సర్వే చేసేందుకని సర్వేయర్‌కు అర్జీ పెట్టుకున్నారు. జీపీఏ రిజిస్టర్, అన్‌రిజిస్టర్ చేసుకున్న సుభాష్‌రెడ్డి, శ్రీరాములు, వెంకటచౌదరికి అభ్యంతరాలు అడుగుతూ వాట్సాప్‌ల్లో నోటీసులు జారీ చేశాడు. మాకు అభ్యంతరం లేదని వారు తెలిపారు. వీటి ఆధారంగానే రాచూరి కుటుంబ సభ్యులతో పాటు జీపీఏ చేయించుకున్న ఈ ముగ్గురు పొజిషన్‌లో ఉన్నట్లు సర్వేయర్ సర్టిఫికెట్లు ఇచ్చాడు. దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు... వ్యవసాయ భూములుగా పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చారు. అక్కడ ఉండేది కాలనీలురా నాయనా. తమ రెక్కల కష్టంతో సంపాదించుకున్న సొమ్ముతో స్థలాలు కొనుగోలు చేసి ఇళు నిర్మించుకున్నారు. ఇలాంటి కాలనీలను ఓపెన్‌ల్యాండ్‌గా చూపిస్తూ పొజిషన్ సర్టిఫికెట్లు వీరందరికీ పంచారు.మరి ఇది దొంగతనం కాదా? మీరు వేయించుకున్న మండల సర్వేయర్ చేసింది కాదా? పరిటాల సునిత ఆదేశాలతో లేదంటే ఏ దమ్ముధైర్యంతో చేశాడు. ఏకంగా 176 ఎకరాలకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇస్తాడా? అడంగల్ పరిశీలిస్తే అక్కడ ఏపీఐఐసీ, నివాస గృహాలు, రస్తాలు ఉన్నాయి. ఇలాంటివాటికి వాడు పొజిషన్ సర్టిఫికెట్లు ఇస్తాడా? మీరిచ్చిన ధైర్యంతోనే మీ ఒత్తిడి మేరకే ఇచ్చాడు.

### ఫేక్ పొజిషన్ సర్టిఫికెట్లతో కోర్టును ఆశ్రయించి

అయ్యా కలెక్టర్ గారూ...రాచూరి వెంకటకిరణ్ అనే వ్యక్తి మీమీద కోర్టుకు వెళ్లాడు. మీ అధికారుల వద్ద, ప్రజల వద్ద ఉన్న ఆధారాలన్నీ తీసుకుని అఫడవిట్ వేయాలి. మీ జీపీ ఏమీ మాట్లాడడం లేదు. అక్కడేమో రాచూరి వెంకట కిరణ్ తరపు న్యాయవాది డ్యూ పొసిజర్ పాలో కావాలంటూ కలెక్టర్‌కు ఉత్తర్వులు ఇవ్వండని అడుగుతున్నాడు. జడ్జి అదేరాసి బంతి కలెక్టర్ కోర్టుకు వస్తే వాళ్లు సిక్సర్ కొట్టాలనుకుంటున్నారా? నిన్నటి రోజున తహశీల్దార్ జీపీకి రాసిన వాస్తవాలను ముందే ఎందుకు పంపలేదు. ఇక్కడ అనేక గృహాలు నిర్మాణమై ఉన్నాయి. ఇనామ్ అబాలిష్ చట్టం వచ్చిన తర్వాత శోత్రియం భూములకు ఎలాంటి విలువ ఉండదని



రాశారు. ఎందుకు మీరు అఫడవిట్‌లో ఫైల్ చేయలేదు. ఎందుకు జోక్యం చేసుకోవడం లేదు. వారి పన్నాగం పారలేదని పరిటాల శ్రీరామ్ ఈరోజు వచ్చాడు. మీ ఆదేశాలతో ఫేక్ పొజిషన్ సర్టిఫికెట్లతో కోర్టును ఆశ్రయించిన రాచూరి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఖాళీ స్థలాలు ఇస్తేచాలు అంటున్నారు. మీనాయన గంటా రా..,ఖాళీ స్థలాలు అప్పగించడడానికి. ఇక్కడ ఏముంది వోయ్ మీకు. 296 ఎకరాలకు జీపీఏ చేసుకోలేదని తప్పుడు కూతలు కూస్తారా? మీరు కోర్టుకు ఫైల్‌చేసిన అఫడవిట్‌లో 336 పేజీలో ఉండింది వాస్తవం కాదా?. ప్రజలను, కోర్టును తప్పుదారి పట్టించిన మీరు మోసగాళు, మాయగాళ్లు. ఖాళీ స్థలాలున్న వారు సెటిల్‌మెంట్‌కు రావాలని పరిటాల శ్రీరామ్ పిలుస్తున్నాడు. ఇందుకేనా ఫ్రజలు మీకు ఓట్లేసింది.

### రోడ్లమీద తరిమి తరిమి కొడతాం

రాచూరి, గొల్లపల్లి కుటుంబ సభ్యులకు ఒకటే చెబుతున్నా ఏ ఒక్క ఫేక్ డాక్యుమెంటు కోర్టుకు సబ్‌మిట్ చేసినా, ఇళ్లను వ్యవసాయ భూములుగా చూపిస్తూ దొంగ పొజిషన్ సర్టిఫికెట్లతో కోర్టుకు వెళ్లినా అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఈ ప్రాంత ప్రజల నుంచి కోట్లు వసూళ్లు చేద్దామనే ఆలోచనతో వస్తే తస్మాత్ జాగ్రత్త! రోడ్లమీద తరిమి తరిమి కొడతాం. ఏ నాకొడుకూ పాపంపేటలో ఒక రూపాయి కూడా వసూలు చేయకూడదు. ఒక పెల్ల కూడా ఎవరి ఇంటి నుంచి కిందకు పడనివ్వం. సుభాష్‌రెడ్డి, శ్రీరాములు, వెంకటచౌదరికి ఓపెన్ వార్నింగ్. నెత్తిన రూపాయి పెడితే పావలాకు పోని నాకొడుకులు వేల కోట్ల ఆస్తుల కోసం వస్తారా? జనమేమైనా తిక్కోళ్లు అనుకుంటున్నారా? తస్మాత్ జాగ్రత్త.

# మోంతా తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**27, 28, 29 తేదీల్లో నంద్యాల జిల్లాకు భారీ వర్షాల హెచ్చరిక**

**-కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ : 08514-293903**

**మైనర్ ఇరిగేషన్ ట్యాంక్ బండ్‌లను పటిష్ఠం చేయండి**

**- మట్టి మిద్దెల్లో నివసిస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టండి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 25,(రిపబ్లిక్ న్యూస్):** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా మోంతా తుఫాను ఈ నెల 27, 28, 29 తేదీల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా విపత్తు నిర్వహణపై జిల్లా, మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, అదనపు ఎస్పీ యుగంధర్ బాబు, డిఆర్ఓ రాము నాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మోంతా తుఫాను చెన్నై తీరం వైపు నుండి విశాఖపట్నం దిశగా గంటకు 90%-%110 కి.మీ వేగంతో ఈదర గాలులతో కదులుతున్న నేపథ్యంలో భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని... అందువల్ల అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో సుమారు 330 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు ఉన్నాయని, అందులో 200 ట్యాంకులు పూర్తి స్థాయిలో నిండి ఉన్నాయని, వీటి బండ్‌లను బలపరచాలని సంబంధిత మైనర్ ఇరిగేషన్ అధికారులకు కలెక్టర్ సూచించారు. తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మరియు అన్ని విభాగాల అధికారులు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అలాగే కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్ 08514%-%293903 ఫోన్ చేసి సమాచారాన్ని ఇవ్వొచ్చున్నారు.జిల్లాలో 21 వాగులు 54 గ్రామాల గుండా ప్రవహిస్తాయని, వాటి వద్ద ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పటిష్ఠ పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. అధిక వర్షాల కారణంగా ఎటువంటి ప్రాణ, పశు నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్ని విభాగాల అధికారులునూ ఆదేశించారు. త్రాగునీటి వనరులు కలుషితం కాకుండా నిరంతరం నీటి నమూనాలు పరీక్షించి, అవసరమైతే ప్రత్యామ్నాయ వనరులు ఏర్పాటు చేయాలని డిపిఓ, డిప్యూటీ సీఈఓలకు సూచించారు. జిల్లాలో ఉన్న 13 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు సరిపడా నీటిని సరఫరా చేయగలిగేలా సక్రమ పర్యవేక్షణ చేయాలని సూచించారు. వైద్య శాఖ అధికారులు అవసరమైన మందులు, అత్యవసర సామగ్రి సిద్ధంగా ఉంచుకోవాలని, గర్భిణీ స్త్రీలకు తగిన వైద్య సహాయం అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లాలో సుమారు 22 వేల కుటుంబాలు మట్టి మిద్దెల్లో నివాసం ఉంటున్నందున, వారికి రెవెన్యూ అధికారులు ముందస్తు నోటీసులు అందజేసి అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు సురక్షితంగా ఉండేలా ప్రత్యేక గదులు సిద్ధం చేయాలని కలెక్టర్ సంక్షేమ అధికారులను ఆదేశించారు.కుందూ నది, శ్యామ కాలువ పరివాహక ప్రాంతాలైన శ్యామ్ నగర్, దేవనగర్, బీసీ కాలనీ, గోపాల్ నగర్, సుందరయ్య నగర్, విశ్వనగర్, ఎన్జీవో కాలనీ, నూనెపల్లి, సలీంనగర్ ప్రాంతాల్లో సుమారు 600 కుటుంబాలు నీటి ప్రవాహానికి గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇందుకు అవసరమైన పాఠశాలలు, కమ్యూనిటీ హాల్స్, కళ్యాణ మండపాలను పునరావాస కేంద్రాలుగా సిద్ధం చేయాలని ఆర్డీఓకు సూచించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయడానికి టామ్‌టామ్ ద్వారా సమాచారాన్ని అందించడమే కాక, పోలీసు విభాగం సహకారం తీసుకోవాలని సూచించారు. కోతకు సిద్ధంగా ఉన్న మొక్కజొన్న పంటను వాయిదా వేయాలని, పంట నష్టాన్ని నివారించేందుకు రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖాధికారులను ఆదేశించారు. అలాగే పశు వులకు అవసరమైన మందులు, మేత నిల్వలు సిద్ధంగా ఉంచి నష్టం జరగకుండా చూడాలని పశుసంవర్ధక అధికారులను ఆదేశించారు.ప్రజలు వాగులు, వంతెనలు, కాజ్వేలు దాటకుండా అప్రమత్తం చేయాలన్నారు. ఎవరైనా ప్రమాద పరిస్థితుల్లో చిక్కుకున్నట్లయితే వెంటనే కంట్రోల్ రూమ్ 08514%-%293903 నంబరుకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల భద్రత మన ప్రధాన లక్ష్యమని ప్రతి అధికారి తన విభాగానికి సంబంధించిన బాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.

# బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఖచ్చితమైన నిబంధనలు పాటించాలి

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌లు, క్లినిక్‌లు మరియు డయాగ్నస్టిక్ సెంటర్లు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ చాంబర్ లో కాలుష్య నియంత్రణ చర్యలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆసుపత్రులు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో చట్టపరమైన నిబంధనలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోగులు, సిబ్బంది మరియు ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా వైద్య వ్యర్థాలను సక్రమంగా వేరు చేసి, శాస్త్రీయ పద్ధతిలో నిర్వర్తించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఆసుపత్రులలో కాలం చెల్లిన మందులను సక్రమంగా ధ్వంసం చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. అటువంటి మందులను సాధారణ చెత్తతో కలిపి పారబోసినట్లయితే పర్యావరణానికి, ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పు కలుగుతుందని హెచ్చరించారు.అలాగే ఆసుపత్రుల చెత్తను సరైన విధంగా వేరు చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. రెడ్, యెల్లో, బ్లూ, వైట్ రంగుల బయో కోడింగ్ బ్యాగులు ఉపయోగించి ఇంజెక్షన్ సూదులు, పత్తి, గ్లౌవ్స్, శరీర వ్యర్థాలు వంటి బయోమెడికల్ వ్యర్థాలను వేర్వేరు సంచుల్లో వేరు చేయాలని సూచించారు. ఇది వ్యర్థాల శాస్త్రీయ నిర్వాహణకు కీలకమని ఆమె అన్నారు. అదేవిధంగా, ప్రతి ఆసుపత్రి, క్లినిక్, ల్యాబ్ తమ వద్ద ఉత్పత్తి అయ్యే బయోమెడికల్ వ్యర్థాల వివరాలను **Biomedical Waste Management App** లో ప్రతిరోజూ డేటా ఎంట్రీ చేయడం తప్పనిసరి అని కలెక్టర్ తెలిపారు. డేటా ఎంట్రీ చేయని సంస్థలపై కాలుష్య నియంత్రణ మండలి చర్యలు తీసుకోవాలని ఆమె సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్ష అనంతరం కలెక్టర్ "చెత్తను వేరు చేసే ముందు ఆలోచించండి" అనే గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఈఈ కిషోర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డాక్టర్ లలిత, పంచాయతీ రాజ్, మున్సిపల్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తతతో సమన్వయంతో పని చేయాలి

**: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**

**మొంథా తుఫాన్ నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశాలు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 25)** మొంథా తుఫాన్ నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి, సమన్వయంతో పని చేయాలన్నారు..శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అధికారులతో, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావం వల్ల ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. కర్నూలు జిల్లాలో 27 వ తేదీన భారీ వర్షం కురిసే అవకాశంఉందన్నారు..ఆయా శాఖల అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..రిజర్వాయర్లు,చెరువులు, లోతట్టు ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు, నదీతీర ప్రాంతాలను పరిశీలించి, ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా, తగిన నివారణ చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేసి అప్రమత్తం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వ్యవసాయ, పంచాయతీ రాజ్, రోడ్లు-భవనాలు, నీటిపారుదల, ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయం తో పని చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.చెరువులకు గండ్లు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ ఎస్ఈ ని ఆదేశించారు..చెరువు గట్లు ఏమైనా బలహీనంగా ఉన్నాయా అని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇరిగేషన్ ట్యాంక్ లను అన్నిటిని పరిశీలించాలన్నారు.. సుంకేసుల రిజర్వాయరు పరిస్థితి ఔట్ ఫ్లో, ఇన్ ఫ్లో వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ల బండ్స్ ను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. తక్షణ స్పందన చర్యలు తీసుకునే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు.. జీరో క్యాజువలిటీ జీరో డ్యామేజ్ ఉండాలన్నారు.. ప్రతి యొక్క శాఖ వారు వారి వారి శాఖల పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలకి సంబంధించి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు..రోడ్లు, భవనాలు, కల్వర్టు, బ్రిడ్జి లు ఏ స్థితిలో ఉన్నాయని పరిశీలించాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు. జేసిబి, కటింగ్ మెషిన్ లను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు...వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల, కళాశాల భవనాలు శిథిలావస్థకు చేరినట్లైతే వెంటనే అద్దె భవనంలోకి వెళ్ళే విధంగా చర్యలుతీసుకోవాలన్నారు. వంతెనలు బాగా లేనట్లయితే వెంటనే మూసివేయాలని కలెక్టర్ ఆర్ డి ఓ లను ఆదేశించారు..జిల్లాలో ఉన్న లోతట్టు ప్రాంతాలను ముందుగా గుర్తించాలన్నారు.లోతట్టు ప్రాంతాలలో ఉండే జనాభా ఆధారంగా షెల్టర్, భోజనం, స్నాక్స్, ఏర్పాటు చేసే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు.పిల్లలకు పాలు, బ్రెడ్ ప్యాకెట్ కూడా ఉండాలన్నారు. అందుకు సంబంధించి రేషన్ షాప్ లను మ్యాపింగ్ చేసుకోవాలని కలెక్టర్ సివిల్ సప్లైస్ అధికారులను ఆదేశించారు.. షెల్టర్ హోమ్ లను కూడా గుర్తించి ప్రతి షెల్టర్ లో ఒక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య బృందాలను, అవసరమైన మందులు, చికిత్సా పరికరాలు సిద్ధంగా ఉంచాలన్నారు.. నీటి కాలుష్యం వల్ల వ్యాధులు (డయేరియా, టైఫాయిడ్, మలేరియా) వ్యాపించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.. గ్రామీణ ప్రాంతాల్లో క్లోరినేషన్ చర్యలు పర్యవేక్షించి, సురక్షిత తాగునీరు అందేలా చూడాలన్నారు. ఫీల్డ్ హెల్త్ సిబ్బంది ఏ ఎన్ ఎం ఆశ వర్కర్ల ద్వారా గ్రామాల్లో ప్రజలకు జాగ్రత్త సూచనలు అందించాలన్నారు. వర్షాల కారణంగా నీరు నిలిచే ప్రదేశాల్లో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాపించకుండా ఫాగింగ్, స్ప్రేలునిర్వహించాలన్నారు. అంబులెన్స్ సేవలను సిద్ధంగాఉంచుకోవాలన్నారు. గర్భవతులు ఎవరైనా డెలివరీ టైమ్ దగ్గరగా వచ్చిన వారు ఉంటే వారిని దగ్గరలో ఉండే ఆసుపత్రిలో చేర్పించేందుకు గాను అంబులెన్స్ లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.పంటల స్థితిని పర్యవేక్షించి రైతులకు తగిన సలహాలు అందించాలన్నారు...పత్తి, ఉల్లి పంటల హార్వెస్టింగ్ కు సంబంధించి రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. అగ్నిమాపక శాఖకు సంబంధించి అవసరమైన రెస్క్యూ సిబ్బంది ని, లైఫ్ జాకెట్, లైఫ్ బాయ్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.. విద్యుత్ శాఖ కు సంబంధించి అని సబ్ స్టేషన్ ల వద్ద జనరేటర్ లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.. సబ్ స్టేషన్ లు అన్నిటిని ఒకసారి వెరిఫై చేయాలన్నారు..పశు సంవర్ధక శాఖ కు సంబంధించి ఫస్ట్ ఎయిడ్ కిట్, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు..

రైతుసేవాకేంద్రాలలో రైతులు మొక్కజొన్న

# అమ్మేందుకు పేర్లు నమోదు చేసుకోవాలి

**-జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలోని రైతులు మొక్కజొన్నలు అమ్ముటకు రైతుసేవాకేంద్రాలలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ పేర్కొన్నారు.శనివారం కలెక్టరేట్లోని తమ ఛాంబర్ నందుమొక్కజొన్న కొనుగోలు కేంద్రాలపైజిల్లా వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ...జిల్లాలో ఖరీఫ్-2025 లో దాదాపు 2 లక్షల ఎకరాలలో మొక్కజొన్న సాగు చేయడం జరిగిందని దీంతో 50,000 టన్నుల మొక్కజొన్న ఉత్పత్తులు వస్తాయన్నారు. ప్రభుత్వం నుండి మొక్కజొన్నలు కొనుగోలు ఉత్తర్వులు రాగానే రైతు సేవా కేంద్రాలలో రైతులు మొక్కజొన్న అమ్ముటకు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. రైతు సేవ కేంద్రాల వద్దనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని జెసి అధికారులకు సూచించారు. తుపాను ప్రభావం వలన రానున్న 4 రోజులు జిల్లాకు వర్షసూచన ఉందన్నారు. కావున మొక్కజొన్న కోతలు కొంత ఆలస్యం చేసుకునేటట్లు రైతులకు తెలియజేయాలని వ్యవసాయ అధికారులకు జెసి సూచించారు.మొక్క జొన్న కొనుగోలుకు సంబంధించి సంచులు మరియు 25000 టన్నుల గోదాములు అందుబాటులో ఉన్నాయని మార్కెఫెడ్ అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి, ,జిల్లామార్కెటింగ్ అధికారి, జిల్లా మార్కెఫెడ్ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

జనసైనికుడు "క్యాప్చర్ స్టూడియో" అధినేత

# సుధీర్ జన్మదిన వేడుకలు



**నంద్యాల అక్టోబర్ 25 (రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల జనసేన నాయకులు మరాసు గురు బాబు అత్యంత సన్నిహితుడు పట్టణంలో ప్రముఖ "క్యాప్చర్ స్టూడియో" అధినేత జనసేన పార్టీ వీరాభిమాని సుధీర్ పుట్టినరోజు సందర్భంగా శనివారం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు నంద్యాల జనసేన నాయకులు మారాసు గురుబాబు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ప్రముఖ "క్యాప్చర్ స్టూడియో" అధినేత సుధీర్ నాకు అత్యంత సన్నిహితుడు అని జనసేన పార్టీ కోసం కమిట్మెంట్తో ఉన్న జనసైనికుడని సొసైటీలో ప్రజల్లో కుల,మత లకు అతీతంగా మా జనసైనికుడు సుధీర్ స్నేహపూర్వకంగా నంద్యాల ప్రజలతో మెలుగుతున్నారని వ్యాపార లో మరియు జనసేన పార్టీలో క్రియాశీలకంగా ఉండడం మంచి పరిణామణి అలాంటివారు. శనివారం పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం సంతోషకరమని విషయమని అర్ధరాత్రి అయినా పార్టీ కోసం నిరంతరం కృషి చేసే సుధీర్ లాంటి జనసైనికుడు నంద్యాల లో జనసేన పార్టీలో ఉండడం మనం చేసుకున్న అదృష్టమని జనసేన నాయకులు మరాసు గురు బాబు కొనియాడారు, ఇలానే మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనస్పూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరాసు గురు బాబు,శనగల కిషోర్ నాయుడు, క్యాప్చర్ స్టూడియో" అధినేత సుధీర్ ,భాస్కర్, దినేష్ డాన్, మహేష్, జనసేనకులు పాల్గొన్నారు.

# నేడు కళాంజలి రమేష్ ప్రమాణ స్వీకారం



**మహానంది అక్టోబర్ 25( రిపబ్లిక్ న్యూస్) :**మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ధర్మకర్త పాలకమండలి చైర్మన్ గా కళాంజలి ప్రింటర్స్ అధినేత రమేష్ ప్రమాణ స్వీకారోత్సవం మరియు పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొనాలని కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డిని చైర్మన్ అభ్యర్థి రావూరి రమేష్ ,తెలుగు గంగ డిస్ట్రిబ్యూషన్ వైస్ చైర్మన్ గుద్దేట నాగరాజు ,మండల టిడిపి నాయకులు కాకర్ల శివ, మా రెడ్డి సుబ్రమణ్యం లు శనివారం కలిసి ఆహ్వానించారు ఈ సందర్భంగా కళాంజలి రమేష్ మాట్లాడుతూ శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధికి తన శక్తి కొలది కృషి చేస్తానన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రము ఏర్పాటు

**- గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్**



**గుత్తి అక్టోబర్ 25 (రిపబ్లిక్ న్యూస్ )** అనంతపురం జిల్లా గుత్తి మండలం భారతీయ పత్తి సంస్థ ద్వారా గుత్తి మరియు తాడిపత్రి మండల హెడ్ క్వార్టర్స్ లో మద్దతు ధరకే పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగినది. పింజ పొడవును బట్టి 29.50 -30.50 ఎంమ్ ఉన్నది కనీస మద్దతు ధర రూ.8110/క్వింటాలు,పింజ పొడవు 29.01-29.49 ఎంమ్ ఉన్నది రూ.8060/క్వింటాలు,పింజ పొడవు 27.50-28.50 ఎంమ్ ఉన్నది కనీస మద్దతు ధర రూ.8010/క్వింటాలు.తేమ 8% లేక అంత కంటే తక్కువ నుండి 12% వరకు మాత్రమే ఉండవలెను,8% నుండి 12% వరకు పెరిగిన ప్రతి ఒక శాతానికి 1% చొప్పున మద్దతు ధరలో తగ్గించబడును,12% కంటే ఎక్కువ తేమ ఉన్న పత్తిని సి సి ఐ వారు కొనుగోలు చేయరు.రైతులకు వారి ఆధార్ మరియు బ్యాంకు ఖాతా లింక్ అయిన ఖాతాకు డబ్బు జమ చేయడం జరుగుతుంది.రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా పత్తి కొనుగోలు కేంద్రంలో పత్తిని అమ్మి మద్దతు ధర పొందగలరు. పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ఈ అవకాశం ఉంటుంది. పత్తి కొనుగోలు కేంద్రంలో పత్తి అమ్మదలచుకున్న రైతులు ముందుగా మీ మొబైల్లో కాపాస్ కిసాన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని మీ వివరాలు నమోదు చేసి స్లాట్ బుకింగ్ చేసుకోవాలి,రైతులు మరింత సమాచారం కోసం సమీప రైతు సేవా కేంద్రంలో సంప్రదించగలరు.మండల వ్యవసాయ అధికారి గుత్తి ముస్తాక్ అహ్మద్ తెలిపారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# సర్దార్ వల్లభాయ్ పటేల్ భావితరాలకు స్ఫూర్తిదాయకం

**ఏక్ బారత్, శ్రేష్టభారత్ జాతీయ సమైక్యతను తెలియజేస్తాయి**

**సర్దార్ వల్లభాయ్ పటేల్ యువతకు ఆదర్శం**

**దేశం ముందు... ఆ తర్వాతే.ఏదైనా**

**మేరా యువభారత్ కార్యక్రమంపై ప్రెస్ మీట్ లో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు**




మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 రిపబ్లిక్ న్యూస్
సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా నిర్వహించబోయే మేరా యువభారత్ మెదక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం మెదక్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మీడియా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా నిర్వహించబోయే మేరా యువభారత్-మెదక్ ను విజయవంతం చేయాలన్నారు.
ఈ కార్యక్రమక ఉద్దేశం దేశ సమైక్యత, సేవా భావం పెంపొందించడంతోపాటు యువతి,యువకుల్లో వృత్తి నైపుణ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 530 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి ఒక పటిష్టమైన భారతదేశంగా ఏర్పాటు చేసి ప్రపంచ దేశాలకు మార్గదర్శకులు అయ్యారని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో యువతి,యువకులను భాగస్వామ్యం చేయాలన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్రంలోని అన్ని కళాశాలలో ఉపన్యాస, వ్యాస రచర , రంగోలి లాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కళాశాలలోని ఎన్ఎస్ఎస్ , ఎన్ సి సి, ప్రభుత్వ శాఖలైన పోలీస్, విద్య వైద్య ,ఇతర శాఖలను భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భారతదేశాన్ని ఏక్ భారత్ ,శ్రేష్ఠ భారత్ గా తయారు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ప్రతి వ్యక్తికి దేశమే ముందు ఏదైనా ఆ తర్వాతే అని పేర్కొన్నారు. అనంతరం మేర యువభారత్ మెదక్ పోస్టర్ను ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా మేర యువభారత్ అధికారి రంజిత్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

**భూభారతి దరఖాస్తులు వేగవంతంగా పరిష్కరించడానికి**

**జిల్లాలో 22 అక్టోబర్ నుండి ఫస్ట్ నవంబర్ వరకు**

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్

**-కలెక్టర్ కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24( రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాలో 22 అక్టోబర్ నుండి పది రోజుల పాటు భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించడానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ పది రోజుల్లో సుమారుగా 1000 భూభారతి దరఖాస్తులు పరిష్కరిస్తామని అన్నారు. ఈ డ్రైవ్ లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆర్డీవోలతో టెలికాన్ఫిడెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ప్రతిరోజు ఒక్కో తాసిల్దార్ పది ఫైల్స్ అన్న క్లియర్ చేసి ఆర్డీవోలకు పంపించాలని ,ఆర్డీవోలు ఈ పది రోజులు కనీసం 250 ఫైల్స్ క్లియర్ చేయాలన్నారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మొదటి రోజు అయిన 22 అక్టోబర్ నాడు స్వయంగా జిల్లా కలెక్టర్ కేవలం ఒకే ఒక్క రోజులో 44 ఫైల్స్ ను క్లియర్ చేసి చూపించారు. అదే స్ఫూర్తితో ఆర్డీవోలు తాసిల్దారులు కూడా తొందరగా దరఖాస్తులను పరిష్కరించి 01 నవంబర్ నాటికి 10 రోజుల్లో 1000 ధరణి రైతుల భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవోలు తాసిల్దారులు పాల్గొన్నారు.

## రాయికల్ పట్టణంలో కుక్కల బెడతతో ఉపశమనం కలిగే రోజులు రాబోతున్నాయి.

**-పశుసంవర్ధక శాఖ సంతోష్ కు వినతి పత్రం ఇచ్చిన బిజెపి పట్టణ అధ్యక్షుడు కురుమ మల్లారెడ్డి పత్రిక ప్రతినిధి చింత కుంట సాయికుమార్**



**రాయికల్ పట్టణం,అక్టోబర్ 25, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణములో విధి కుక్కల నివారణ చర్యలు కోరుతూ పశు సంవర్ధక శాఖ అధికారి పి సంతోష్ కు బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు కురుమా మల్లారెడ్డి పత్రిక ప్రతినిది చింతకుంట సాయికుమార్ ఫిర్యాదు చేసారు రాయికల్ పట్టణంలో గత సంవత్సర నుండి కుక్కలు రాయికల్ పట్టణంలో గత సంవత్సర నుండి కుక్కలు కరావడంలో ఎంతోమంది నిర్భాగ్యులయ్యారు ఎంతోమంది మాజీ మునిసిపల్ చైర్మన్ కు కమిషనర్ కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపానా పోలేదు ఒక్కడు బావ ఈ విషయంలో రాయికల్ వాట్సాప్ గ్రూప్ లలో సభ్యులు రాయికల్ ప్రెస్ క్లబ్ లో కూర్చుండి దీనిపై చర్య కొరకై చింతకుంట సాయికుమార్ వాట్సప్ గ్రూపుల సభ్యులతో కలిసి ఈ సమస్య పరిష్కారం పశుసంవర్ధకశాఖ అధికారిని కలిసి వినతి పత్రం ఇవ్వడంలో దీనికి పరిష్కారం దొరికినట్టు అయింది ఏది ఏమైనా కుక్కలపై పిర్యాదు చేసిన బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు కురుమా మల్లారెడ్డి పత్రిక ప్రతినిధి చింతకుంట సాయికుమార్ మాచర్ల మారుతి,సామల్లా సతీష్, కుమార్,చంద రమేష్, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కోఆర్డినేటర్ బొద్దుల శివ, తదితరులు పాల్గొన్నారు

## ఘట్కేసర్ దగ్గర గోరక్షక్ సోను సింగ్ పై తుపాకీతో కాల్చిన ఎంఐఎం గుండా ఇబ్రహీంను వెంటనే అరెస్టు చేయాలి...

**-బిజెపి రాయికల్ పట్టణ శాఖ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి డిమాండ్**



**రాయికల్ పట్టణం, అక్టోబర్ 25, ( రిపబ్లిక్ న్యూస్)**
గోరక్షక్ సోనీ సింగ్ తుపాకీతో కాల్చిన ఎంఐఎం గుండ ఇబ్రహీంను వెంటనే అరెస్ట్ చేయాలని జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ అధ్యక్షుడు కురుమ మల్లారెడ్డి మాట్లాడుతూ హైదరాబాదు సమీపంలోని ఘట్కేసర్ దగ్గర అక్రమంగా గోవులను కబేలాలకు తరలిస్తున్న ఎంఐఎం పార్టీకి చెందిన ఇబ్రహీం అనే వ్యక్తుల నుండి గోవులను రక్షించడానికి అక్రమంగా గోవులను తరలిస్తున్న లారీలను ఆపి గోవులను రక్షించే ప్రయత్నం చేసిన సోను సింగ్ అలియాస్ ప్రశాంత్ పై ఎంఐఎం గుండాలు ఇబ్రహీం అనే వ్యక్తి తన వద్ద అక్రమంగా ఉంచుకున్న తుపాకీతో సోను సింగ్ అలియాస్ ప్రశాంత్ పై తుపాకీతో కాల్చడమే కాకుండా తీవ్రంగా గాయపరచడం జరిగింది
తెలంగాణ రాష్ట్రంలో గోవధ నిషేధ చట్టం ప్రకారం అక్రమంగా గోవులను తరలించ రాదని అట్టి గోవులను రక్షించడానికి కొందరు యువకులు గోవులను రక్షించే క్రమంలో ఇలాంటి ఎంఐఎం గూండాలు విచక్షణారహితంగా అక్రమ ఆయుధాలతో కాల్చడం శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తుందని మరి అలాంటి గోరక్షకులపై యువకులపై రక్షణ కల్పించాల్సిన బాధ్యత స్థానిక ప్రభుత్వాలది మరియు పోలీసు యంత్రంగాలపైన ఉంటుంది కాబట్టి ఇటువంటి గుండాలను వెంటనే పట్టుకొని అరెస్టు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాయికల్ తాసిల్దార్ నాగార్జున కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి లు కునరాపు భుమేష్, బన్న సంజీవ్,ఉపాధ్యక్షులు కడార్లా శ్రీను,నాయకులు బోదుగం శ్రీకాంత్, సామల్ల సతీష్, చందా రమేష్, శ్రీ గద్దె సుమన్ ,కటకం కిషోర్, అందె శంకర్, దాసరి రవి,వాసం నరసయ్య, లక్ష్మీకాంతం, వాసం హనుమండ్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కొత్తపేట రాజరాజేశ్వర నాగలాయము దర్శించుకున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**- ట్రాస్ట్ సభ్యులతో ప్రమాణ స్వీకారోత్సవం**



**రాయికల్ పట్టణం,అక్టోబర్ 25, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట శ్రీ రాజ రాజేశ్వర నాగలయం ట్రస్ట్ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అంతకుముందు శ్రీ రాజరాజేశ్వర నాగలయం లో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగార్జున, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి నాయకులు కోల శ్రీనివాస్ రవీందర్ రావు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ గన్నె రాజిరెడ్డి,అనుపురం శ్రీనివాస్,ఆలయట్రస్ట్ బోర్డ్ ఛైర్మెన్ దనవేని రాములు యాదవ్,ట్రస్ట్ సభ్యులు సత్యనారాయణ రావు, పల్లపు వెంకట్,లచ్చన్న,ముక్కెర లక్ష్మీ, పోతేవేని సత్యనారాయణ, మాజీ సర్పంచ్ లు రాజేశం ,నర్సయ్య మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ మాజీ ఆలయ ఛైర్మెన్ నరేష్ అర్చకులు రాజేశ్వర్ శర్మ,ప్రవీణ్,తాజా మాజీ సర్పంచ్ లు ఎంపిటిసి లు గ్రామ మండల నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగడ్డలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన నారాయణ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి









**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 25ప్రజా రిపబ్లిక్ న్యూస్**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్లోని పలుభూతులలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గారి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి, మాగంటి గోపీనాథ్ గారు ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గంలోని ప్రతి బూతులు ప్రతిబస్తీలో అనేక అభివృద్ధి పనులు చేశారని. మరల మీరు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గారిని భారీ మెజార్టీతో గెలిపించి మీ బస్తీలను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జీలు స్థానిక నాయకులు మరియు నారాయణఖేడ్ నాయకులు తదితరులు ఉన్నారు.

## రాయికల్ కు నైట్ హాల్ట్ బస్సు త్వరలో పునరుద్ధరణ

**- కాంగ్రెస్ జిల్లా యూత్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల శివ**





**రాయికల్ పట్టణం, అక్టోబర్ 25, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లారాయికల్ వరకు నైట్ హాల్ట్ బస్సు తర్వలో పునరుద్ధరణ చేయనున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పనా చరవని ద్వార"" రాయికల్ ముచ్చట్లు వాట్సాప్ గ్రూపు"" వివరణ కోరితే తెలపడం జరిగింది కాంగ్రెస్ జగిత్యాల జిల్లా యూత్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల శివ తెలిపారు ఇప్పటికే కల్పన మేడంకు అనేక సార్లు పిర్యాదు లు వచ్చినయని ప్రజా ప్రతి నిధులు కూడ దీని కోసం ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుక వెళ్ళనట్లు సమాచారం మాజీమంత్రి జీవన్ రెడ్డి చొరవతో అతి తొందరలో బస్సు ప్రారంభం అవుతుంది అని బొద్దులా శివ అన్నారు ఆశిస్తున్నాం

## రాయికల్ ఇండ్ల మధ్యలో నీటి నిల్వ లార్వా తో విషాజ్వరాలు వ్యాప్తి?

**మునిసిపల్ అధికారుల అలసత్వం -?? - రెండో వార్డు ప్రజల ఆందోళన**



**రాయికల్ పట్టణం, అక్టోబర్ 25:( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని రెండవ వార్డు ఇండ్ల మధ్యలో ఆగిన నీటి నిల్వ వలన డెంగ్యూ తదితర దోమలు వ్యాప్తి చెంది ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారు.వర్షాలు తగ్గ ముఖం పట్టగా పట్టణంలోని విధుల్లో నీటిని తొలగించ వలసిన పురపాలక సంఘం అధికారులు నిర్లక్ష్యం వహించడంతో ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారుతక్షణమే మునిసిపల్ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# రక్తదానం చేయండి.. ప్రాణ దాతలుగా నిలవండి..

**రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేసిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్**









**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 25ప్రజా రిపబ్లిక్ న్యూస్**
"పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం/ పోలీస్ ఫ్లాగ్ డే" వారోత్సవాలలో భాగంగా తేది: 25.10.2025 నాడు సంగారెడ్డి జిల్లా ఆర్మడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ రక్తదాన శిబిరంలో జిల్లా ఎస్పీ స్వయంగా రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ.. విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలను స్మరించుకుంటూ.. ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని, నాతో పాటుగా అధికారులు, సిబ్బంది, మరియు సంగారెడ్డి పట్టణ ప్రజలు వివిధ సంఘాలకు చెందిన యువకులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున వచ్చి రక్త దానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 114 యూనిట్ల బ్లడ్ ను సేకరించడం జరిగిందన్నారు. ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని, మీరు చేసే ఈ రక్త దానం ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను రక్షించడానికి ఉపయోగపడుతుందన్నారు. కులమత భేదం లేని, గ్రూపులు మాత్రమే కలిగి వున్న ఈ రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేం కాబట్టే రక్తానికి ఉన్న విలువ అపారమైనది. అందువల్ల ప్రతి ఒక్కరూ రక్తాన్ని దానం చేసి ప్రాణాలను కాపాడే రక్త ప్రధాతలుగా నిలవాలని ఎస్పీ సూచించారు. రక్తదాన శిబిరంలో పాల్గొని బ్లడ్ డొనేట్ చేసిన ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ తరపున ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ రక్తదాన శిబిరంలో జిల్లా ఎస్పీ తో పాటు, అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్స్ రమేష్, కిరణ్ కుమార్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నాగేశ్వర్ రావ్, మెడికల్ అధికారి వెంకట రామ్, పోలీస్ డాక్టర్ జ్యోతి, ఆర్.ఐ.లు, రామారావ్, రాజశేఖర్ రెడ్డి, డానియెల్, పోలీస్ సిబ్బంది, బ్లడ్ బ్యాంకు కు చెందిన రాజు, విజయ్ మరియు పట్టణ యువత తదితరులు పాల్గొన్నారు.





# దళితులపై కమీషనర్ కక్ష సాధింపు చర్యలు ఆపాలి

## ఎస్సీ,ఎస్టీ జేఏసీ సాకే హరి

**కళ్యాణ్ దుర్గం క్రైమ్, అక్టోబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** దళితులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కమిషనర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మండిపడ్డారు. కళ్యాణ దుర్గం పట్టణంలోని ఆర్డీటీ ఆసుపత్రి ముందు దశాబ్దాల కాలంగా హొటల్ ఏర్పాటు చేసుకుని జీవనం కొనసాగిస్తున్న దళిత మహిళ దివ్యమ్మ పై పట్టణ మున్సిపల్ కమిషనర్ కక్ష సాధిస్తూ జేసీపీతో హొటల్ ను ధ్వంసం చేయించడం తీవ్ర అన్యాయమని సాకే హరి పేర్కొన్నారు. అందులో భాగంగానే శనివారం దౌర్జన్య కాండను అడ్డుకోవడానికి వెళ్లిన ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరిని పట్టణ డిఎస్పి రవి బాబు,సీఐ హరినాథ్, ఎస్సై చిన రాయుడు సిబ్బందితో అరెస్టు చేసి పోలీస్ వాహనంలో కుందుర్పి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. దివ్యమ్మ నిర్వహిస్తున్న హొటల్ వెనుక భాగంలో ఖాళీ స్థలం ఉందన్న కారణంతోనే హొటల్ ను తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో





భాగంగా ఖాళీ స్థలంపై కన్నుబడడంతో ఎలాగైనా ఆ స్థలాన్ని కాచేయాలని పన్నాగం పన్నారన్నారు. దీంతో అదే అదునుగా చూసి ఎలాగైనా సరే స్థలాన్ని కాజేయాలని ఓ కానిస్టేబుల్ తో కమిషనర్ కుమ్మక్కై దళిత మహిళ హొటల్ ధ్వంసం చేయించారని సాకే హరి మండిపడ్డారు. దళితులపై కక్ష సాధింపు దిశగా పట్టణంలో కమిషనర్ ఆగడాలకు హద్దు లేకుండా పోయాయని ఎమ్మెల్యే అండదండలతోనే ఇదంతా జరుగుతోందని దీంతో కమిషనర్, కానిస్టేబుల్ చెలరేగిపోతున్నారని తెలియజేశారు పదుల సంఖ్యలో రోడ్డుకు అంగళ్లు ఉన్నప్పటికీ దళిత మహిళనే టార్గెట్ చేసి హొటల్ కూల్చారని ఆవేదన చెందారు. తమకు ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయని కానిస్టేబుల్ నరసింహులు బాధితులను బహిరంగంగా బెదిరించడం చూస్తుంటే కళ్యాణదుర్గంలో శాంతిభద్రతలు ఏ మేరకు ఉన్నాయనేది అర్థమవుతోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి జిల్లాలో దళితులపై దౌర్జన్యాలు, భౌతిక దాడులు జరుగుతున్నాయన్నారు. ఓ దళిత మహిళ రోడ్డుకు హొటల్ నిర్వహిస్తోందని జీర్ణించుకోలేక అగ్రవర్ణాల కుట్రలో భాగంగా కుల వివక్షతతో హొటల్ ధ్వంసం చేశారని దీనికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు బాధ్యత వహించాల్సి ఉందన్నారు. దళిత మహిళ హొటల్ ధ్వంసంపై చట్టపరంగా న్యాయపోరాటం చేస్తామని ఎవరు ఎన్ని కుట్రలు,భయ భ్రాంతులకు గురిచేసిన భయపడే ప్రసక్తే లేదన్నారు.

# రాయికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యుత్తు ప్రమాదాల నివారణ పై అవగాహన...

## - రాయికల్ విద్యుత్ మండల అధికారి ఏఇ టీ నవీన్



**రాయికల్ పట్టణం, అక్టోబర్ 25, ( రిపబ్లిక్ న్యూస్)** విద్యుత్ వినియోగం, విద్యుత్ పరికరాల వాడకంలో అప్రమత్తంగా ఉన్నట్లయితే విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చని రాయికల్ మండల ఎఇ. టి నవీన్ అన్నారు జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురులో విద్యుత్తు ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తగు జాగ్రత్తలు తీసుకున్న పిదపనే విద్యుత్ పరికరాలను వినియోగించాలని సూచించారు తడి చేతులతో విద్యుత్ ప్రసరించే స్విచ్ బోర్డు లను వైర్లను తాకవద్దని పతంగులు ఎగుర వేయునప్పుడు విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలని అన్నారుఉరుములు మెరుపులు వస్తున్నప్పుడు ఎలక్ట్రిక్ పరికరాలకు విద్యుత్ సరఫరా ఆపివేయాలని తెలిపారుఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గట్టు రమేష్ నర్సయ్య ఉపాధ్యాయులు పి.రాజశేఖర్ , చెరుకు మహేశ్వర శర్మ,పి.రమేష్,జి.తరంగిణి,ఎ.రజిత, విద్యుత్ సబ్ ఇంజనీర్ పి.సంతోష్, లైన్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి లైన్మెన్ బి.లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు

# జగన్నాథ్పూర్ దీపావళి ముగింపు కార్యక్రమం లో పద్మశ్రీ కనకరాజు రాష్ట్రపతి అవార్డు 2022 గ్రహీత





**రాయికల్ పట్టణం, అక్టోబర్ 25, ( రిపబ్లిక్ న్యూస్)** ప్రాచీన కళ గుస్సాడీ నృత్య కళాకారులు కనకరాజు మాలవాయి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా భారత రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ పద్మశ్రీ అవార్డు గ్రహీత 2022లో అందుకోవడం జరిగింది గుస్సాడీ నృత్య కళాకారుడు దీపావళి ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నాడు జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం జగన్నాథ్ పూర్ ఆదివాసీ దీపావళి సంబరాలు ఇంటింటా మంగళ హారతి కార్యక్రమం జరిగింది ఈ రోజు కోలాబోడి కార్యక్రమంతో అకీపేన్ గ్రామ దేవత ముందు పూజలు చేసి గుస్సాడీలు వేశా దారులు దీక్ష విరమణ చేశారు. ఈ రోజు తో దీపావళిపండగ ముగిసి%శీ%దికుల మత వర్గ విచక్షణ లేకుండా రాజకీయలకు అతీతంగా అందరు మా ఆహ్వానన్ని మన్నించి వచ్చిన ప్రతిఒక్క నాయకులకు అధికారులకు మా బోర్న పల్లి జగనాథ్ పూర్ రాయికల్ మండలం మరియు చిత్రవేణి గూడె%శీ% బిర్పూర్ మండలం ఆదివాసీ గిరిజన బిడ్డల తరఫునప్రత్యేక ధన్యవాదములు తెలుపాడు ఆత్రం విజయ బిరసావు మాజీ బోర్నపల్లి %డ%మాజీ సర్పంచ్ జగనాథ్ పూర్ తెలిపాడు

# రాజకీయ పార్టీల నాయకులు,BLO లతో సబ్ కలెక్టర్ సమావేశం

## సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ రెడ్డి సాహెబ్

**మదనపల్లి(రిపబ్లిక్ న్యూస్)**



సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల నాయకులు,%BLO% లతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఓటర్ల జాబితా,పోలింగ్ బూతులపై సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా మదనపల్లె నియోజకవర్గంలో గతంలో ఉన్న పోలింగ్ బూతులకు అదనంగా మరో 65 బూతులు కొత్తగా ఏర్పాటు చేయడం జరిగిందని, కొత్తగా ఓటర్ల జాబితా పరిశీలించి అభిప్రాయాలు వెల్లడించాలని సబ్ కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ మదనపల్లె టౌన్,రూరల్ ప్రాంతంలో నివసించే వారికి వారు నివసించే ప్రాంతంలో కాకుండా గతంలో నివసించే ప్రాంతంలో ఓట్లు ఉన్నాయని,దానిపై సమగ్ర పరిశీలన చేసి వారు నివసించే చోట ఓటు హక్కు కల్పించాలని సూచించారు.

# కార్తీక మాసంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు

## - మరుగుదొడ్ల వద్ద భక్తుల నుంచి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు

## - పార్కింగ్ ప్రదేశాలను సౌకర్యంగా తీర్చిదిద్దాలి

**మహానంది, అక్టోబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):**



మహానంది దేవస్థానం ప్రాంగణంలోని మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మహానంది ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. కార్తీక మాసం పురస్కరించుకుని శనివారం మరుగుదొడ్ల వద్ద సౌకర్యాలు, ఆలయ ప్రాంగణంలో ఉన్న పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మరుగుదొడ్లు వినియోగించుకునే భక్తుల నుంచి ఎలాంటి డబ్బులు వసూలు చేయెద్దన్నారు. డబ్బులు వసూలు చేసినట్లు భక్తుల నుంచి ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తుల వాహనాల పార్కింగ్ ప్రదేశంలో నీరు నిలిచిన చోట వెంటనే మట్టి వేయించి వాహనాల పార్కింగ్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఆలయ ఇన్చార్జ్ సూపరింటెండెంట్ పి. సుబ్బారెడ్డి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# మహానందిలో నంద్యాల జిల్లా ఎస్పీ పూజలు





**మహానంది, అక్టోబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** మహానందిలో శనివారం రాత్రి నంద్యాల ఎస్పీ సునీల్ షెరాన్ సతీసమేతంగా పూజలు నిర్వహించారు. శ్రీ మహానందీశ్వర స్వామి దర్శనార్థం వచ్చిన వారికి ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి, ఆలయ ఇన్చార్జ్ సూపరింటెండెంట్ పి. సుబ్బారెడ్డి స్వాగతం పలికారు. ఈ మేరకు వారు శ్రీ కామేశ్వరి దేవి, శ్రీ మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. దర్శనం అనంతరం వారికి స్థానిక అలంకార మండపంలో స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు.

# తెలుగు అధ్యాపకుడి పోస్ట్ కోసం దరఖాస్తు ఆహ్వానం



**చౌడేపల్లి అక్టోబర్ 25 రిపబ్లిక్ న్యూస్**

మండల కేంద్రమైన చౌడేపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకుడి పోస్ట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ జయ ప్రకాష్ కోరారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలుతో ఈనెల 27న ప్రభుత్వ జూనియర్ కళాశాల చౌడేపల్లె నందు సంప్రదించాలని ఆయన కోరారు అభ్యర్థి ఎంఏ తెలుగులో 50% మార్కులు సాధించి ఉండాలన్నారు. తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో పాటు వాటి జిరాక్సును వారి వెంట తీసుకురావాలన్నారు.

# అరటి, పసుపు సాగు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

**మహానంది, అక్టోబర్ 25,( రిపబ్లిక్ న్యూస్)**



అరటి, పసుపు సాగు చేసే రైతులు వర్షాల నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యాన శాఖ అధికారి నరేంద్ర అన్నారు. గాజులపల్లె, బుక్కాపురం గ్రామాల్లో శనివారం పర్యటించి పసుపు, అరటి పొలాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అరటిలో వర్షపు, మురుగునీరు నిల్వ లేకుండా వెంటనే తీసేయాలన్నారు. నేల ఆరిన తర్వాత అంతర సేద్యం చేసి మొక్కల వద్ద యూరియా, పోటాష్ వేయాలన్నారు. పసుపు పంటలో నీరు నిలిచేసి 5 గ్రాముల పోషక మిశ్రమాన్ని లీటరు నీటికి పిచికారి చేయాలన్నారు. పసుపులో దుంప కుళ్లు నివారణకు ఎకరాకు రెండు కేజీలు ట్రైకోడెర్మా లేదా సూడోమోనాస్ వాడాలని సూచించారు.

# భక్తులతో కళకళలాడిన మహానంది

**మహానంది, అక్టోబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):**



కార్తీకమాసం, వీకెండ్ కావడంతో శనివారం మహానంది ఆలయం భక్తులతో కళకళలాడుతోంది. 2 తెలుగు రాష్ట్రాలతోపాటు పలు ప్రాంతాలకు చెందిన భక్తులు వేలాది సంఖ్యలో తరలివచ్చారు. ఆలయానికి వచ్చిన భక్తులు స్థానిక కోనేరులో పుణ్య స్నానాలు ఆచరించిన అనంతరం శ్రీ కామేశ్వరీదేవి, శ్రీ మహానందీశ్వరస్వామి వారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు.

# మహానందీశ్వర సన్నిధిలో ఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ పూజలు



**మహానంది, అక్టోబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** మహానందీశ్వర స్వామి సన్నిధిలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ అసిస్టెంట్ కమిషనర్ డి. శైలేష్ కుమార్ పూజలు నిర్వహించారు. నంద్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద స్థలం ఆక్రమణ విషయంపై శనివారం పరిశీలించేందుకు వచ్చారు. అనంతరం ఆయన మహానంది ఆలయానికి చేరుకుని శ్రీ కామేశ్వరి దేవి, శ్రీ మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ నంద్యాల రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న నాగుల కట్ట నిర్వాహకులు నిర్మిస్తున్న నిర్మాణాలను పరిశీలించి పలు సూచనలు చేశామన్నారు. ఉన్న నిర్మాణాలు కాకుండా ఆక్రమణలు వద్దు అని సూచించామన్నారు. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ను కలిసి వివిధ అంశాలపై చర్చించారు.

# ఆమినిగుంట బస్సు షెల్టర్ లో తమిళనాడు వాసి మృతి

**చౌడేపల్లి ప్రతినిధి అక్టోబర్ 25 రిపబ్లిక్ న్యూస్**



మండలంలోని పంచాయతీ కేంద్రం ఆమెని గుంట బస్సు సెంటర్ నందు తమిళనాడు కు చెందిన వృద్ధురాలు మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది స్థానికుల కథల మేరకు తమిళనాడు రాష్ట్రం సైదాపేట చెన్నై కు చెందిన రామ లక్ష్మమ్మ 65 అనే వృద్ధురాలు నాలుగు రోజుల క్రితం ఆమెని గుంటకు వచ్చింది ఎవరో యాచకురాలు వచ్చిందని స్థానికులు వృద్ధురాలికి భోజన వసతులు కల్పిస్తూ వచ్చారు. ఈ క్రమంలో ఆ వృద్ధురాలు బస్సు షెల్టర్ నందు మృతి చెందింది తొలుత అనాధ శవంగా భావించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో వారు తరలివచ్చి వృద్ధురాలి తో తెచ్చుకున్న బ్యాగును తనిఖీ చేశారు ఆ బ్యాగులో వృద్ధురాలి ఆధార్ కార్డు ఉండడంతో వారు రామలక్ష్మమ్మగా గుర్తించి మరో పేపర్లో సెల్ ఫోన్ నెంబర్ ఉండగా వారు ఆ నెంబర్కు ఫోన్ చేయగా వృద్ధురాలు తన అమ్మ అని వస్తున్నామంటూ వారు తెలిపారు. మరల సంచిలో వెతుకగా రూ 1.08 లక్షలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు .అంతేకాకుండా మూడు బ్యాంకు పాస్ పుస్తకాలు ఉన్నట్లు వారు గుర్తించారు ఈ మేరకు దర్యాప్తు చేస్తున్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సమరం....కోటి సంతకాల సేకరణ....!





**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్)** వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈనెల 28 న మదనపల్లె నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే నిరసన ర్యాలీ విజయవంతం చేయాలని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం మదనపల్లి మున్సిపాలిటీ 15,16 వార్డులలో కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి నియోజకవర్గ కేంద్రంలో జరగబోయే ప్రజా ర్యాలీ పోస్టర్ విడుదల చేశారు. కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమానికి అనూహ్య రీతిలో ప్రజల మద్దతు లభించింది. పేద విద్యార్థులకు ఎంతో అవసరమైన ప్రభుత్వ వైద్య విద్యను కాపాడుకుందాం, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మన వంతు పాత్ర పోషిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అనూష రెడ్డి,వైసిపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు షమీమ్ అస్లాం,జింకా చలపతి,పాకాల హరి,శ్రీనివాసులు,అంజనేయులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ఏపీఎస్ఆర్టీసీలో పదోన్నతులకు కూటమి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

## 1,2 డిపోల గౌరవాధ్యక్షులు నాగూర్ వలి ఆధ్వర్యంలో ఘనసన్మానం

**మదనపల్లె (రిపబ్లిక్ న్యూస్)**




ఏపీఎస్ఆర్టీసీలో పదోన్నతులకు కూటమి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఆర్టీసీ ఉద్యోగులు,కార్మికులు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం మదనపల్లె ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషాని యూనియన్ నాయకులు మరియు ఆర్టీసీ కార్మికులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యేకి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి,మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్టీసీ కార్మికుల నిర్విరామ సేవలను గుర్తించి విభాగాల వారీగా అర్హులైన వారికి పదోన్నతులు కల్పించడం హర్షణీయమన్నారు. ఇది ఆర్టీసీ కార్మికులకు కూటమి ప్రభుత్వం అందించిన దీపావళి కానుక అన్నారు. అనంతరం ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి మాట్లాడుతూ ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చడంలో ఆర్టీసీ కార్మికుల పాత్ర క్రియాశీలకమన్నారు. రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషాలు ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆర్టీసీ కార్మికులు ఇకపై రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి సంస్థను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈయు జిల్లా అధ్యక్షుడు సిపి బాబు,ఒకటవ డిపో సెక్రటరీ ఈశ్వరప్ప,డిపో అధ్యక్షుడు మధు,రెండవ డిపో అధ్యక్షుడు ఎస్.నరసింహులు,జాయింట్ సెక్రెటరీలు,బిసిఎస్ నాయక్,యు.సి శేఖర్,వైస్ ప్రెసిడెంట్ ఎస్.కుమార్,బావా జాన్ పెద్దఎత్తున ఆర్టీసీ ఉద్యోగులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి కార్యాలయంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు

## వ్యతిరేకంగా నిర్వహించే ర్యాలీపై కార్యకర్తల సమావేశం





**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 25, (రిపబ్లిక్ న్యూస్)**
శనివారం నాడు,కాటసాని రాంభూపాల్ రెడ్డి ,మాట్లాడుతూ.రాష్ట్రంలో ప్రభుత్వం మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 28వ తేదీ మంగళవారం రోజు ఉదయం 10. గంటలకు కాటసాని రాంభూపాల్ రెడ్డి గారి స్వగృహం నుంచి కల్లూరు తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి తాహసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరుగుతుందని అన్నారు.
మన నాయకుడు జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజ్ లను ప్రైవేటీకరణ చేయకూడదని ఎందుకు ఇంత పట్టుదలతో ఉన్నారంటే మనమంతా ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఎంతో ఉంది.ప్రభుత్వ మెడికల్ కాలేజీలు కేవలం పేద విద్యార్థులు కష్టపడి చదివి మెరిట్ లో ఉండే విద్యార్థులకు చదువుకోవడానికి అవకాశం ఉంటుంది. కూటమి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఏర్పాటుచేసిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ ఉండడం చాలా దుర్మార్గపు బుద్ధితో చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్నాడు.
మీ కూటమి ప్రభుత్వానికి చేతనైతే మిగిలిన మెడికల్ కాలేజీలను కూడా పూర్తి చేసి పేదవిద్యార్థుల కోసం కాలేజీలను నడపాలి.ప్రజలంతా తెలుసుకోవాల్సింది ఒకటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో వెయ్యి రూపాయలకే ఆరోగ్యశ్రీ అందించే విధంగా ఉండేది.కానీ ఈ కూటమి ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ అనే పథకం ఉసే లేకుండా చేస్తున్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం ఎందుకు పెట్టారు అనేది కూడా మీరందరూ ఒకసారి ఆలోచించండి పేద ప్రజలు అందరూ కూడా ఇంగ్లీష్ మీడియం చదవాలని ఉద్దేశంతోనే ప్రభుత్వ స్కూలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిన ఘనత మన నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారిది.శనివారం నాడు,తెలుగుదేశం పార్టీ అవలంబిస్తున్న ప్రతి ఒక్క వ్యతిరేకత విధానాన్ని మాత్రం మనం కచ్చితంగా ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది.రాష్ట్ర ప్రజలందరూ కూడా ప్రభుత్వమెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయకుండా దానికి వ్యతిరేకంగా తెలుగుదేశం ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా 28వ తారీకు జరగబోయే ర్యాలీలో ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు,ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గం పరిధిలోని నాయకులు,కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# షరీఫ్ నగర్ రోడ్డు నుండి ఇండస్ స్కూల్ రోడ్డు వరకు రిజిస్టర్ ఆఫీస్ నుండి హ్యాంగ్ అవుట్ హొటల్ వరకు సర్వీస్ రోడ్ల మధ్యలో బట్టర్ ఫ్లై వేయాలని

**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 25, (రిపబ్లిక్ న్యూస్)**
శనివారం నాడు,కర్నూలు నగరం ముందు కర్నూలు %శీ% బెంగళూరు సర్వీస్ రోడ్డు మరియు బెంగళూరు %శీ% కర్నూలు సర్వీస్ రోడ్లు.(పోవు జాతీయ రహదారివెంబడి) రిజిస్టర్ ఆఫీస్ నుండి హ్యాంగ్ అవుట్ హొటల్ వరకు మరియు ఒక సైడు ఇండస్ స్కూల్ రోడ్డు నుండి షరీఫ్ నగర్ రోడ్డు వరకు సర్వీస్ రోడ్ల వెంబడి రాత్రిపూట లైట్లు లేక పాదాచారులు ద్విచక్ర వాహనదారులు విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని సర్వీస్ రోడ్ల వేమ్మడి ఉన్న లైట్లు కొన్ని వెలగవు కొన్ని వెలిగిన వెలుతురు సరిపోవడం లేదు ఈ మార్గంలో రోజు ఉదయము తెల్లవారకముందే కూలి పని చేసుకునే కార్మికులు వ్యాపారస్తులు ఉద్యోగస్తులు విశ్రాంత ఉద్యోగస్తులు రోజుకు సుమారు ఐదు వేల మంది జనం ఈ మార్గం ద్వారానే ప్రతినిత్యం రోడ్డు వేమ్మడి నడిచిపోవడం నడిచి రావడం జరుగుతుంది.ఏదైనా పనిబడి పెళ్లిళ్లకు పండగలకు ఏ కారణం అయినా పని పడినప్పుడు ఈ మార్గం గుండెనే పోయి ఫ్లైఓవర్ బ్రిడ్జిదగ్గర ,శ్రీ సూర్యనారాయణ స్వామి గుడి దగ్గర, బస్సు ఎక్కడం బస్సు దిగడం జరుగుతుంది. ఇక్కడ నివసిస్తున్న ఉద్యోగస్తులయితే కొన్ని ప్రాంతాలకు వెళ్లాలంటే ఉదయాన్నే వీరు పోయి కొన్ని సందర్భాల్లో రాత్రి కి వస్తారు విద్యార్థులు వీరి పరిస్థితి మరీ ఘోరం పరీక్షలు స్పెషల్ క్లాసులు ఇలాంటి సందర్భాల్లో ఉదయాన్నే వెళ్తారు



సాయంత్రం లైట్ ఫెయిల్ అయినాక ఇళ్లకు వెళ్లాల్సిన ది ఉంటుంది ,ఆ సందర్భంలో ఈ మార్గంలో వచ్చేటప్పుడు పోయేటప్పుడు ఎదురుగా హెవీ వెహికల్ బండ్లు (లారీలు బస్సులు మెదలగు)వచ్చినప్పుడు ఆ లైటింగ్లకు కళ్ళు కనపడక టూ వీలర్స్ నడిపే వాళ్ళు కూడా కిందపడి యాక్సిడెంట్ అయిన సందర్భాలు చాలా ఉన్నాయి మరికొందరైతే ప్రాణాలు పోగొట్టుకున్నారు ఈ ప్రాంతం నందు పలు కాలనీలు షరీఫ్ నగర్ శ్రీ రామచంద్ర నగర్ సవారి తోట లావణ్య నగర్ కస్తూరి నగర్ పార్వతి నగర్ చిన్న సుంకన్న కాలనీ రామకృష్ణ నగర్ కస్తూరి నగర్ మొదలగు కాలనీవాసులు సుమారు పదివేల మంది ఇక్కడ నివాసం జీవిస్తున్నారు చాలా సందర్భాల్లో రిజిస్టర్ ఆఫీస్ ఎదురుగాను ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగాను రోడ్డు దాటేటప్పుడు రోడ్డు మీద పనుల నిమిత్తం నడిచి పోయేటప్పుడు ప్రాణాలు పోగొట్టుకున్న వాళ్లు చాలా మటుకు ఈ ప్రాంతంలో నివసించే వారే కనుక ఇక్కడ నివసించే వారి ప్రాణనష్టం మరల జరగకుండా ఉండాలంటే అలాగే యాక్సిడెంట్లు తగ్గించాలంటే సర్వీస్ రోడ్డు నందు( రోడ్డు మధ్య భాగంలో) బట్టర్స్ ఫ్లై లైట్స్,వేస్తే రాత్రిపూట వెలుతురు బాగా ఉండటం వలన ప్రమాదాలు జరగకుండా ఉండటానికి కారణం అవుతుంది అని ఈ సందర్భంగా కాలనీ వాసులు తో కలిసి మాట్లాడి న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు పత్రికాముఖంగా డిమాండ్ చేశారు

# 'ఆరోగ్యమే మహాభాగ్యం' అంటూ

## పోలీసు కుటుంబాలకు మెగా వైద్య శిబిరం.

### కార్యక్రమాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్






**అన్నమయ్య జిల్లా(రిపబ్లిక్ న్యూస్)**
శనివారం రోజు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణలో ఒక పండుగ వాతావరణం నెలకొంది. విధులు, నిబంధనలు దాటి... అక్కడి పోలీసులు మానవతా దృక్పథాన్ని ప్రదర్శించారు. సమాజ రక్షణలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ నెల 21 నుండి 31 వరకు జరుగుతున్న సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శనివారం అన్నమయ్య జిల్లా పోలీసులు ఒక అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.అదే - రక్తదాన శిబిరం,ఉచిత మెగా వైద్య శిబిరం.రక్తదానం చేయండి- ప్రాణ దాతలు కండి'అనే ఎస్పీ గారి పిలుపుతో,ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు ఈ శిబిరాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ,"రక్తదానం అనేది ప్రాణ దానం చేసినట్లే.రోడ్డు ప్రమాదాలు,ప్రసవాలు,ఇతర అత్యవసర పరిస్థితుల్లో రక్తం లేక ఎంతో మంది ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్నారు. వారి అవసరాలు తీర్చడానికే ఈ సంకల్పం," అని ప్రకటించారు.ఈ పిలుపుతో స్ఫూర్తి పొందిన ఏకంగా 100 మందికి పైగా జిల్లా పోలీసులు స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు వచ్చారు.జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారితో పాటు,రాజంపేట ఏఎస్పీ శ్రీ మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపీఎస్ గారు, మదనపల్లి డిఎస్పీ యస్ మహేంద్ర గారు, ఏఆర్ డీఎస్పీ యం. శ్రీనివాసులు గారు సహా పలువురు పోలీసు అధికారులు రక్తదానం చేసి సిబ్బందికి ఆదర్శంగా నిలిచారు. రక్తదానం చేసిన ప్రతి పోలీసునూ ఎస్పీ గారు అభినందించి,పండ్లు, జ్యూస్ బాటిళ్లను అందజేయడం విశేషం."పోలీసు సిబ్బంది వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటేనే,వారు శాంతి భద్రతలను మరింత సమర్థంగా కాపాడగలుగుతారు,"అనే ఉద్దేశ్యంతో జిల్లా ఆసుపత్రుల ముఖ్య డాక్టర్ల సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో సాధారణ బీపీ, షుగర్ పరీక్షలతో పాటు, అత్యంత ముఖ్యమైన డర్మటాలజిస్ట్,డెంటల్, గైనకాలజిస్టు,జనరల్ మెడిసిన్,జనరల్ సర్జన్, ఫిజీషియన్,ఆప్తమాలజిస్ట్ వంటి నిపుణులతో వైద్య పరీక్షలు చేయించారు. కుటుంబ సభ్యులు ఎంతో సంతోషంగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు.జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ శ్రీ ఆంజనేయులు గారి ఆధ్వర్యంలో ఈ మానవీయ సేవలో పాలుపంచుకున్న రాయచోటి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ గారు, సిఎస్ ఆర్ఎంఓ డాక్టర్ కిరణ్ కుమార్ గారు, ప్రభుత్వ వైద్యులు నవీన్ కుమార్,శైలేష్,మహేశ్వర రాజు,రామరాజు,నాగరాజు,మస్తాన్ రావు, ప్రశాంతి మరియు వైద్య సిబ్బందికి ఎస్పీ గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతంలో అదనపు ఎస్పీ (పరిపాలన) యం. వెంకటాద్రి గారు,ఇతర సీఐలు,ఆర్ఐలు,ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు,పోలీసు సిబ్బంది,హోంగార్డు సిబ్బంది మరియు వారి కుటుంబాలు పాలుపంచుకున్నారు.

# ఓర్వకల్లుప్రధాన రహదారిపై గుంతల మయం - ప్రజలకు నిత్యకష్టం

**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 25, (రిపబ్లిక్ న్యూస్)**
శనివారం,ఓర్వకల్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి గుంతలతో మయమై ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు పడినప్పుడు ఈ గుంతలు చెరువుల్లా మారి ప్రమాదాలకు దారితీస్తున్నాయి. స్థానికులు రహదారి మరమ్మతులు చేయాలని అధికారులను కోరుతున్నారు. ఈ దారిలోనే బస్టాండుకు వెళ్లాలంటే ఈ దారిలోనే వెళ్లాలి బైకులు స్లిప్ పై కింద పడుతుంటారు స్కూలుకు పిల్లలు వెళ్లాలి రైతులు కూడా ఈ దారిలోనే వెళ్లాలి దీనిపై ఉన్నత అధికారుల ప్రభుత్వం రోడ్డు వేయాలని స్థానికులు కోరుకుంటున్నారు



# డీలర్లు టైం కు రేషన్ ఇవ్వడం లేదు : గ్రామస్తులు

**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 25, (రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండలం గ్రామాలలో రేషన్ డీలర్లు ఉదయము స్టోర్ కి వెళితే సాయంకాలం రామని చెబుతున్నారు, డీలర్లు వాళ్ళ పొలం పనులకు వెళ్తున్నారు రేషన్ బియ్యం పంచాలి అంటే వాళ్ళ పొలంలో పని ఉంది సాయంకాలం ఆరు తర్వాత రామని కొంతమంది డీలర్లు చెప్తున్నారు దీనిపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా ఓర్వకల్లు మండలం లో ఉన్న గ్రామాలు వారు ఉదయం తొమ్మిది గంటలకు వెళితే షాపులకు తాళాలు వేసి వారి పొలం పనులకు వెళ్తున్నారు, రేషన్ బియ్యం కు వెళ్లినవారు మేము వచ్చిన మీరు ఉండడం లేదు అని అడిగితే మాకు పొలం పనులు ఉన్నాయి మీరు ఐదు గంటలకు గాని ఆరు గంటలు గాని రండి మీకు రేషన్ వేస్తామని అని కొంతమంది డీలర్లు చెబుతున్నారు వీళ్లపై ఉన్నత అధికారులు ప్రభుత్వము చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామాల వారుతెలియజేస్తున్నారు, కావున ఓర్వకల్లు మండలం పరిధిలో ఉన్న గ్రామాలలో ఉన్నత అధికారులు దీనిపై దృష్టి పెట్టి ప్రజలకు అంటే రేషన్ కార్డు దారులకు 1,వ తేదీ నుంచి 15,వ తేదీ వరకు రేషన్ బియ్యం ఇవ్వవలసిందిగా ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు

# పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మెట్టుపల్లి పోలీస్ స్టేషన్లో రక్తదాన శిబిరం.




**మెట్ పల్లి: అక్టోబర్ 25, రిపబ్లిక్ న్యూస్:-** పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మెట్ పల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంను డీఎస్పీ రాములు ప్రారంభించారు. జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మెట్ పల్లి డిఎస్పి రాములు ప్రారంభించారు.ఈ రక్తదాన శిబిరంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్త దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన అందరిని అభినందించారు.శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను స్మరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ముఖ్యంగా యువత ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అవుతున్నారు. రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరాలలో సుమారు 50 యూనిట్ల రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ అనిల్, ఎస్సై పబ్బ కిరణ్, ఎస్ఐ 2 రాజు నాయక్, ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ రక్తదాన శిబిరంలో మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాలకు చెందిన దాదాపు 50 మంది యువకులు రక్తదానం చేశారు.

# సంగారెడ్డి జిల్లా లో స్కూల్ బస్సులో మంటలు,తప్పిన ఘోర ప్రమాదం



**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 26ప్రజా రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం
నారాయణ ఖేడ్ లోని విజ్ఞాన్ పాఠశాల బస్సు శనివారం ఉదయం పిల్లలతో బయలుదేరింది. బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో డ్రైవర్ అప్రమత్తమై, స్థానికుల సహాయంతో పిల్లలందరినీ సురక్షితంగా బయటకు దించాడు. అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఇటీవల కర్నూలు శివారులో జరిగిన వోల్వో బస్సు ప్రమాదంలో 19 మంది మరణించిన నేపథ్యంలో, ఆర్టీవో అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు.